# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

శనివారం 11 మే 2024 | పేజీలు : 12


## అభ్యర్థుల ఖర్చుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలి

### వ్యయ పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్ర



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 10): పార్లమెంటు ఎన్నికలు సజావుగా , పారదర్శకంగా నిర్వహిం చేందుకు సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యయ పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్ర అన్నారు. శుక్రవారం లోక సభ ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసిసి, ఎన్‌జిఆర్ ఎస్, ఎలక్షన్ కంట్రోల్ రూమ్, సివిజిల్, ఎంసిఎంసి కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిగతా 3లో

## దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్న బీజేపీ

- అంబేద్కర్ సాక్షిగా తెలంగాణను అభివృద్ధి చేస్తా
- డీకే అరుణను గెలిపిస్తే ఆగమైతం
- పాలమూరును పట్టి పీడించిన చీడ డీకే కుటుంబం
- నా జిల్లాకే వచ్చి అవమాన పరిస్తే ప్రజలు సహించరు మోడీ
- ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణ మాఫీ చేసి తీరుతాం
- పదేళ్ల పాలనలో రాష్ట్రానికి బీజేపీ చేసిందేమీ లేదు
- బిడ్డ బెయిల్ కోసం మోదీ దగ్గర పాలమూరును తాకట్టు పెట్టిన కేసీఆర్
- షాద్‌నగర్ కార్నర్ మీటింగ్‌లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
- పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని పిలుపు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 10): దేవుడి పేరుతో బీజేపీ ప్రజల్లోకి వచ్చి ఓట్లు అడుతున్నారని, దేవుడి పేరుతో రాజకీయం చేసే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, షాద్‌నగర్ చౌరస్తాలో నిలబడి తెలంగాణ సమాజానికి హామీ ఇస్తున్నానని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాక్షిగా తెలంగాణను అభివృద్ధిలో అగ్రభాగన నిలుపుతానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేశంపేట చౌరస్తా నుంచి ముఖ్య కూడలికి భారీ ర్యాలీగా బయలుదేరిన సీఎం కాన్వాయ్‌పై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలవర్షం కురిపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో శుక్రవారం పట్టణ ముఖ్య కూడలిలో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ తరపున పాలమూరు ఎంపీ అభ్యర్థిగా వంశీచందర్‌రెడ్డి బరిలో ఉన్నారని, లక్షమెజార్టీతో అతన్నిగెలిపించాలని పిలుపునిచ్చారు మిగతా 2లో

## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### - కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



మహేశ్వరం మేజర్ న్యూస్ ( ఏప్రిల్20): బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని కేఎల్ఆర్ క్యాంప్ ఆఫీస్ లో మహేశ్వరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది చేరిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది . కాంగ్రెస్ పార్టీలో చేరిన టింగిరి కరి మక్కాజి, ఏపూరి రాజు, గోల్కొండ సర్వయ్య కౌకుంట్ల శ్రీనివాస్ అల్లే సత్య నారాయణ కూన వెంకటేష్ అల్లే శివరాజ్ అల్లే బాలేష్ కడమోని ఆనందం గుర్రం బాలయ్య ,అల్లే ఈశ్వర్ అల్లే లింగం ,వద్ది వెంకటేష్ టింగిరి కరి ప్రశాంత్ లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ కూన యాదయ్య మహేష్ ని ఇం చార్జ్ ఎంపీపీ సునీతఆంధ్య నాయక్ ,వత్తుల రఘుపతి బంగారు గల్లా లాజర్ అల్లే కుమార్ గద గూటి జంగయ్య ఏపూరి నర్సింహ్మ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది

### పిల్లల భవిష్యత్తు కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించండి : మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 10): తెలంగాణ ప్రజలకు జూట మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మీ పిల్లల భవిష్యత్తు కోసం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కడ్తాల జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్‌లు కోరారు. మిగతా 2లో

## కాసానిని ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలి

- అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- రామాలయం, మోడీ పేరుతో ఓట్లు రాలవు
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




పరిగి మేజర్ న్యూస్ (మే 10): బీసీ బిడ్డ అయినటువంటి కాసాని జ్ఞానేశ్వర్ ను ఎన్నికల్లో మెజారిటీతో గెలిపిం చాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. శుక్రవారం మరియు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పరిగి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలలో మోసం చేసిం దన్నారు. ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్య పెట్టిందన్నారు. 6 గ్యారంటీలలో కేవలం ఒక గ్యారెంటీ ద్వారా మార్పు మాత్రమే కనిపిస్తుందని ఆ మార్పు కూడా మహిళలు ప్రయాణం చేసే సమయంలో గతంలో రోడ్డుపై నిలబడ మహిళలను గౌరవించి బస్సులు ఆపేవారని మిగతా 3లో



# కాంగ్రెస్ ప్రభుత్వానిది అసమర్ధత పాలన

**- నమ్మించి వెన్నుపోటు పొడిచిన రంజిత్ రెడ్డి - ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి - జల్ పల్లి ప్రీమియర్ ఫంక్షన్ హాల్లో బూత్ స్థాయి సమావేశం - ముఖ్య అతిథులుగా పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్, కార్తీక్ రెడ్డి**





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 10):కాంగ్రెస్ ప్రభుత్వానిది అసమర్ధత పాలన అని, బిఆర్ఎస్ పార్టీ వెంటే ఉండి వెన్నుపోటు పొడిచిన రంజిత్ రెడ్డికి ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పహాడీ షరీఫ్ ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో గురువారం రాత్రి జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యకర్తల బూత్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రంజిత్ రెడ్డి ఐదేండ్లు బిఆర్ఎస్ ప్రభుత్వంతో ఉండి నమ్మించి మోసం చేశాడని మండిపడ్డారు. గతంలో మా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో రెప్పపాటు కరెంటు పోయిన దాఖలు లేవు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధులకు, మహిళలకు పింఛన్లు ఇచ్చిన ఘనత కేసిఆర్ ది అని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అందాయన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీకి వచ్చే నిధులను ఆపి అభివృద్ధికి అడ్డుగా మారారన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రజలకు అండగా ఉంటామన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఏం తక్కువ చేశామని పార్టీ మారారో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించుకొని కేసీఆర్ కి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్ధన్,కౌన్సిలర్లు షేక్ ఫమీద ఆఫ్జల్, పల్లపు శంకర్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్,గుండు నర్సింగ్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,బూత్ స్థాయి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది



**మొదటిపేజీ తరువాయి...** కడ్తాల్ మండలం ముద్విన్, చరికొండ గ్రామాలలో శుక్రవారం ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా జడ్‌పిటిసిలు దశరథ్ నాయక్ ఉప్పల వెంకటేష్ ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జైపాల్ యాదవ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడ్డగోలు హామీలు ఇచ్చి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు మీ దగ్గరికి వస్తున్నారని వారి కళ్ళు బొల్లి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ పథకాలను రద్దు చేసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రజలం దరూ గమనిస్తున్నారని అన్నారు. పేదింటి ఆడపిల్లలను ఆదుకోవాలనే ఉద్దేశంతో లక్ష 116 లు కేసీఆర్ ఇచ్చారని దీనికి అదనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తులం బంగారం ఇస్తానన హామీ ఇచ్చి పట్టించుకోవడం లేదని విమర్శించారు. మరోసారి కాంగ్రెస్ వారు చెప్పే మాయమాటలకు మోసపోయి గోస పడొద్దని బిఆర్ఎస్ కు ఓటు వేసి గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చరికొండ, ముద్విన్ మాజీ సర్పంచ్ లు లాల్ కోట భారతమ్మ నరసింహ, యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ వినోద్, ముద్విన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, జోగు వీరయ్య, సాబేర్, గోపాల్, లాల్ కోట గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్న బీజేపీ



**మొదటిపేజీ తరువాయి...** డీకే అరుణమ్మ గెలిస్తే పాలమూరు ఆగమైతమని, పాలమూరు జిల్లాను పట్టి పీడించిన చీడ పురుగు డీకే అరుణ కుటుంబం అన్నారు. నల్లమల్ల అడవుల్లో పెరిగినవాడినని, కింది స్థాయి నుండి కార్యకర్తల కృషితో నేడు సీఎం స్థాయి వరకు వచ్చానని తనను ప్రధాని మోడీ బెదిరిస్తే భయపడే వ్యక్తిని కాదనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. నా జిల్లాకే వచ్చి అవమాన పరిస్తే ప్రజలు సహించరన్న విషయాన్ని ప్రధాన మంత్రి మోడీ గుర్తించుకోవాలన్నారు. పదేళ్లలో జిల్లాలోని ప్రాజెక్టులను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. మోడీ పర్యటనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ప్రకటిస్తారని, క్రిష్ణా, వికారాబాద్ రైల్వే లైన్, పరిగి, కొడంగల్, నారాయణ పేట, మక్తల్ నుంచి కర్నాటకకు రైల్వే లైన్ వేయిస్తారని, రంగారెడ్డి జిల్లా ఔటర్ రింగ్ రోడ్డు, షాద్‌నగర్ ప్రక్కన మంజూరు చేసిన ఐటి ఐఆర్ కారిడార్‌ను తిరిగి ప్రారంభిస్తారని, ఖమ్మం జిల్లాలో ఇచ్చిన ఉక్కు కర్మాగారాన్ని ప్రారంభిస్తారని, వరంగల్ జిల్లాలో ఇచ్చిన రైల్వే కోచ్ ప్యాక్టరీని పూర్తి చేస్తారని, నల్గొండకు ఐఐటి, మెదక్‌కు ఐఐఎం ఇచ్చిన ప్రాజెక్టులను కొనసాగిస్తామని ఇలా వీటన్నింటికీ హామీ ఇస్తారని అనున్నానని, అవేవి చెప్పకపోవడంతో పాటు తెలంగాణ ప్రజల సమస్యలపై మాట్లాడకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇవేవీ మాట్లాడకుండా వంద రోజులు కూడా పూర్తి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుంటుంది అని తప్పుడు వాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. మోడీ దోపిడి గురించి మాట్లాడే ముందు కల్తీకల్లు, దొంగ సారా, కాంట్రాక్టర్‌ల దగ్గర కమీషన్‌లు, టెండర్‌లను లాక్కోవడం, కల్లు దుకాణాల దగ్గర మామూళ్లు కూడా వదల్లేని కుటుంబం డీకే అరుణ కుటుంబమని అలాంటి కుటుంబాన్ని పక్కన పెట్టుకొని ప్రధాని తనపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. షాద్‌నగర్ అంబేద్కర్ చౌరస్తాలో బ్యాలేట్ బాక్సు పెట్టి ఎవరూ అవినీతి, దోపిడీ దారులో ఓటింగ్ పెడదామని మోడీకి సీఎం రేవంత్ సవాల్ విసిరారు. తనది తప్పని తేలితే అంబేద్కర్ సాక్షిగా ముక్కు నేలకు రాస్తానని, డీకే కుటుంబమే తప్పైతే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు ఆశామాషి ఎన్నికలు కావని, 17సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరిగితే ఇక్కడ ప్రతి ఎన్నికల్లో గెలిచినవారు ఢిల్లీకి వెళ్లి మనకు తీసుకొచ్చింది ఏమీలేద నే విషయాన్ని ప్రజలు చెబుతున్నారని ఇకపై ఢిల్లీ నుంచి తీసుకొచ్చే నిధుల వివరాలను ప్రజలు చర్చించుకునేలా చేస్తామన్నారు. నిజాం నవాబు పాలన నుంచి విముక్తి పొందిన హైదరాబాద్‌కు తొలి రాష్ట్రానికి మన పాలమూరు బిడ్డ బూర్గుల రామకృష్ణారావు మొట్ట మొదటి సీఎం అయ్యారని, 70ఏళ్ల తర్వాత పాలమూరు బిడ్డకు సీఎం అయ్యే అవకాశం తన రూపంలో దక్కిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్లుగా సీఎంగా కేసీఆర్ విధ్వంసానికి పాల్పడుతుంటే విసిగి వేసారిన నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు ఏకమై పాలమూరు బిడ్డకు పదవిని కట్ట బెట్టారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదలైన కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండ, పాలమూరు ఎత్తిపోతల, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టులు పూర్తికాకపోవడానికి మోడీ, కేసీఆర్‌లు కారణమన్నారు. సమైక్య పాలనలో తెలంగాణను ఎడారి చేస్తున్నారని చెప్పుకునే అవకాశం ఉండేదని, కానీ పాలమూరుకు వలస వచ్చి ఎంపీగా గెలిచిన కేసీఆర్ ఉమ్మడి పాలకుంటే ఎక్కువగా ఈ ప్రాంతానికి ద్రోహం చేశారన్నారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయినా ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే ఉన్నాయంటే అందుకు ప్రధాన కారణం కేసీఆర్ అన్నారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న మోడీ మన ప్రాంతంలో ప్రాజెక్టులు నిర్మించేందుకు ఎందుకు కృషి చేయలేదని ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఈ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పి ఇక్కడ పర్యటించాలన్నారు. పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పాకనే ఈ ప్రాంతంలో పర్యటించి ఓట్లు అడగాలని సూచించారు. పాలమూరు ప్రజలు ఏకమై ఓటుతో మోడీ, డీకే అరుణలకు బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని, దగాకోరు రాజకీయాలను నడుపుతున్న మోడీ, కేసీఆర్‌లను ప్రజలు నమ్మరన్నారు. పాలమూరులో ఓడిస్తే ఇంట గెలవనోడు బయట గెలుస్తాడా? అన్న అనుమానాలను ప్రజల్లో రేకెత్తించాలన్న ఉద్దేశ్యంతో బీఆర్ఎస్, బీజేపీలు ఏకమై కుట్రలు చేస్తున్నాయని, పాలమూరు బిడ్డలు ఏకమై మత సత్తా చాటాలన్నారు. కేసీఆర్ బిడ్డ బెయిల్ కోసం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మోడీ దగ్గర తాకట్టు పెడుతున్నాడు. మన ప్రాజెక్టులు పూర్తి కావాలంటే ప్రశాంతమైన వాతావరణం ఉండాలని, అందుకోసం ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. బీజేపీ మత, కుల రాజకీయాలకు పాల్పడే కుట్రలకు పాల్పడుతుందని, హైదరాబాద్‌లో మత కలహాలు లేవని, విశ్వనగరంగా మారిన హైదరాబాద్ దేశానికే తలమానికమన్నారు. దేవుడి పేరున రాజకీయాలు చేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తే తెలంగాణ ప్రజలు సహించరనే విషయాన్ని బీజేపీ నేతలు గుర్తించాలన్నారు. తెలంగాణలో పదేళ్ల దొర అహంకారాన్ని తరిమికొట్టిన ప్రజలు రాబోయే రోజుల్లో బీజేపీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధికారంలో ఉందని



అక్కడ సాగుతున్న మత ఘర్షణలవల్ల పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు ముందుకు రావడంలేదన్నారు. అక్కడ ప్రాతినిథ్యం వహిస్తున్న రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఆర్థికశాఖ మంత్రినిర్మలాసీతారామన్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. యూపీలో ఎందుకు మత కలహాలను ఆపలేకపోయారని ప్రశ్నించారు. తెలంగాణకు ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి చేసే బాధ్యత తనదని, మీరు మాత్రం తనకు అండగా నిలవాలన్నారు. మెట్రో రైలును శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు తెచ్చి అక్కడి నుంచి షాద్‌నగర్‌కు వరకు మెట్రోను తీసుకువస్తానని హామీ ఇచ్చారు. షాద్‌నగర్ అభివృద్ధి కావాలంటే వంశీచంద్ రెడ్డి ఎంపీగా గెలవాలని అన్నారు. తాను ఏమీ చేయలేదని కొందరు పనిగట్టుకొని విషం చిమ్ముతున్నారని, 100రోజుల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, రూ.500కు గ్యాస్ సిలిండర్ ఇచ్చామని, 30వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మీ అభిమానం, సోనియాగాంధీ కృషితో తెలంగాణకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లభించిందని, ఆగస్టు 15 వరకు రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. మన ప్రాంత బిడ్డ వంశీని లక్ష మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

**- దక్షిణ తెలంగాణకు న్యాయం జరుగుతుంది: ఎమ్మెల్యే**

కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో దక్షిణ తెలంగాణ సంపదను దోచి ఉత్తర తెలంగాణకు పంచిపెట్టాడని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన పాలమూరు బిడ్డ సీఎం అవడం మనందరికీ గర్వకారణమని, ఇక మన దక్షిణ తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్‌రెడ్డి దేశవ్యాప్తం చేస్తారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై తెలంగాణ ప్రజలకు అపారమైన నమ్మకం ఉందని, బీజేపీ, బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజల ముందు నిలబడవన్నారు. ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి వంశీచందర్‌రెడ్డిని గెలిపిస్తే తామిద్దరం కలిసి సంక్షేమంకోసం జోడెద్దుల్లా పని చేస్తామన్నారు.

**- పాలమూరు ప్రజల గుండె ధైర్యం మన సీఎం: వంశీచందర్‌రెడ్డి**

పాలమూరు ప్రజల గుండె ధైర్యం మన సీఎం రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్‌పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచిన ఘనత మన సీఎం సొంతమన్నారు. రూ.1200 ఉన్న సిలిండర్‌ను రూ.500కు ఇస్తున్నారని, పదేళ్లల్లో ఒక్క ఇల్లు ఇవ్వలేని కేసీఆర్‌కు బుద్ధి వచ్చేలా రూ.5లక్షలతో నియోజకవర్గంలో 3200 ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాడు. కాంగ్రెస్ అధినాయకత్వం సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి ఆశీర్వదించి పాలమూరు బరిలో నిలిపారని, రానున్న లోక్ సభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి మన ప్రాంత గొంతును పార్లమెంట్‌లో వినిపించేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కేశంపేట జెడ్పీటీసీ తాండ్ర విశాల, ఎంపీపీ ప్రియాంక, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదయ్యయాదవ్, రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, ఆయా మండలాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖర్చుల వివరాలను

# జాగ్రత్తగా నమోదు చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులవివరాలను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజీవ్ చావర అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను, రిపోర్ట్ లను పరిశీలించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, ఎస్ ఎస్ సి అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద చూపించాలని , జిల్లా లో నియోజకవర్గాల వారిగా ఎన్నికలకు సంబంధించి కర్చుల వివరాలు పూర్తి సమాచారము అందించాలని అధికారులకు ఆదేశించారు. సి విజిల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవేన్సు కమిటీ సెంటర్ మరియు మీడియా సెంటర్ లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి రిజిస్టర్లను చెక్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్వాడ్, ఎస్ఎస్టీ బృందాలను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంట్రోల్ రూంలో ఏర్పాటు చెసిన స్క్రీన్లను పర్యవేక్షించారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో చేసిన ప్రకటనలకు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారి దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని సోషల్ మీడియా పై పటిష్టంగా నిఘా ఉండాలన్నారు. వ్యయ పరిశీలకుల తో పాటు లో డి ఆర్ డి ఏ శ్రీనివాస్,అన్ని టీంల నోడల్ అధికారులు, ఎం.సి.ఎం.సి నోడల్ అధికారి చెన్నమ్మ, ఎల్‌డిఎం రాంబాబు, జిల్లా గ్రంథాలయ సమస్థ కార్యదర్శి సురేష్, ఎ ఓ మహేందర్, ఎన్నికల విభాగం శ్రీనివాస్, నర్సింహా రెడ్డి, ఇడిఎం మహామూద్, అకౌంటింగ్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నమ్మక ద్రోహం చేసిన నాయకులకు బుద్ధి చెబుతాం..



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బషీరాబాద్ మేజర్ న్యూస్ (మే 10)ః తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వెంట ఉండే నాయకులే వెన్నుపోటు పొడవడంతో అతను స్వల్ప ఓటమి పాలయినాడని బషీరాబాద్ మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ తాండూర్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు వందల కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్‌పై కాంగ్రెస్ నాయకులు బురదజల్లే చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి, రంగారెడ్డి, యువజన అధ్యక్షుడు తాహేర్ బాండ్ ,రవి, వై మహేష్ కుమార్, లక్ష్మణ్, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేయాలి

- ఉపాది కులీలకు విజ్ఞప్తి చేసిన దోమ గ్రామ నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (మే 10)ః దోమ మండల కేంద్రంలోని బీఅరెస్ నాయకులు దోమ మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బోయిని లక్ష్మయ్య,పంచాయతీ సభ్యులు మైను, బండి సాయి, పాల సంగం డైరెక్టర్ గొల్ల పెంటయ్య,నరేందర్ రెడ్డి,లు కలిసి శుక్రవారం ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతానికి వెల్లి' కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.అనేక సంక్షేమ పతకాలు అందించిన మాజీ సీఎం కెసిఆర్ ను గుర్తు పెట్టుకొని కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు.దోమ మండలంపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో మూడో రోజు ఆడుతున్న శ్రీ వెంకటేశ్వర మహత్మ్యంవీధి నాటకానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని ఆర్థికంగా ప్రోత్సహించిన కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు శ్రీమతి శ్రీ రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో లింగయ్య,గెరిగెంటి కృష్ణయ్య, దోమ నర్సింలు, దండు వెంకటయ్య, మహేష్, కృష్ణ, రాములు, బాలరాజు, వెంకటయ్య, అంజి, పాత్రదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాసానిని ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

**మొదటిపేజీ తరువాయి...** ఇప్పుడు మహిళలకు చూసి బస్సు స్పీడ్ పెంచి ఆపకుండా వెళుతున్నారని ఇందులో మాత్రమే మార్పు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. రూ.500 సిలిండర్, రూ.15 వేల రైతుబంధు, 4000 పెన్షన్ మహిళల కు 2500 ఆర్థిక భరోసా ఇవి ఏవి కూడా అమలు చేయకుండా కొత్తగా పంద్రాగస్టు వరకు రైతుల రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై ఒట్లు వేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కొత్త నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాటకాలను ప్రజలు గ్రహించారని కెసిఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే ప్రజాదరణ పెరిగిందని తెలిపారు. బస్సు యాత్రలో ప్రజాదారణ చూసి బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు వణుకు పుట్టింది అన్నారు. బిజెపి రామాలయం పేరుతో మోడీ పేరుతో ఓట్లు అడిగితే ఓట్లు రావని ఆమె అన్నారు. బిజెపి వాళ్లు కేవలం రామాలయం, మోడీని చూడండి అంటున్నారు తప్ప వాళ్ళు ప్రజలకు ఏం చేస్తారో మాత్రం చెప్పడం లేదన్నారు. బిజెపిని కూడా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే ప్రశ్నించే కెసిఆర్ గెలవాలన్నారు కేసీఆర్ గెలవాలంటే కెసిఆర్ నిలబెట్టిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేసి అమలు చేయిస్తామన్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డ కాసాని ముదిరాజ్ కు కేసిఆర్ అవకాశం ఇచ్చారని ఈ అవకాశాన్ని బీసీలందరూ సద్వినియోగం చేసుకొని కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అబద్ధపు మాటలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే 150 రోజులు గడిచిన నేటికి ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు. 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కొత్త పథకాలు దేవుడెరుగు కానీ ఉన్న పథకాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు రాక రైతులు, పింఛన్ రాక వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే కచ్చితంగా టబీఆర్ఎస్ అభ్యర్థి అయిన కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపిస్తే కెసిఆర్ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తారని తెలిపారు. ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో వలె మోసపోకూడదని కారు గుర్తుకు ఓటేసి కేసిఆర్ ను నిలబెట్టాలని కోరారు. అనంతరం కాసాని వీరేష్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ విద్యకు అవకాశం రావడం మంచి పరిణామం అని ఈ అవకాశాన్ని బీసీలంద రూ ఏకమై బీసీ బిడ్డ అయినటువంటి కాసాని జ్ఞానేశ్వర్ ను ఆదరించి ఎంపీ ఎన్నికల్లో భారీ మెజార్టీ అందించాలని కోరారు. కాసాని జ్ఞానేశ్వర్ గతంలో జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ప్రజలకు సేవలు అందించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఎన్నికలు ఎంపీగా గెలిపిస్తే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తూ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనై ప్రజల తరఫున నిలబడతారని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీల్లో అగ్రవర్ణాల అభ్యర్థులు ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ తరపున బడుగు బలహీన వర్గాల అభ్యర్థిగా బిసి బిడ్డకు అవకాశం వచ్చిందని బీసీలు అందరూ మరోసారి ఆలోచించి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతు పలికి భారీ మెజార్టీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, ఎంపీపీ అరవింద్ రావు జడ్పిటిసి హరిప్రియ ప్రవీణ్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాసాని వీరేష్

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

దోమ, మేజర్‌న్యూస్ (మే 10)ః దోమ మండల పరిధిలో ని దిర్సంపల్లి, గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక శుక్రవారం నాడు దిర్సంపల్లి గ్రామానికి చెందిన మల్లేపల్లి అశోక్, దిర్సంపల్లి తాండ కు చెందిన మాజీ ఉపసర్పంచ్ సోమ్లా నాయక్,శివరాం నాయక్ కే.దేవ లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్ దిర్సం పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుల సత్తయ్య గౌడ్ ,బందయ్యా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాములు గౌడ్, రాహుాఫ్, రాములు నాయక్, అఖిల్, శ్రీనివాస్ రెడ్డి, హరి, బద్రి హన్య్మ నాయక్ లు తదితరులు పాలుగోన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

# అమలుకాని హామీలు ఇచ్చి

# కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువుగా మోసం చేస్తుంది

- చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని పక్క గెలుపు, మెజారిటీ సాధించాలి
- మాజీ మంత్రి సబితాఇంద్రా రెడ్డి



ప్రజా ఆశీర్వద సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.

తాండూరు మేజర్ న్యూస్ (మే 10)ః కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలను ఇచ్చి ప్రజలను నిలువుగా మోసం చేస్తోందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు పక్కా అని,మెజారిటీ ని సాధించాలని ఆమె అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వద సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో అభివృద్ధి ని సాధించారని ఆమె గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అడ్డమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చింది అని,ఇప్పుడు రాష్ట్రం అంతటా అందాకారంగా మారిపోతుంది అని ఆమె అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేదని, బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ నన్ను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం రాబోతున్నదని ఆయన అన్నారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కాసాని అనేక సమస్య పై పార్లమెంట్ లో గొంతు విప్పుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు శ్రీశైల్ రెడ్డి,స్వామి గౌడ్, రాజు గౌడ్, నర్సింహులు, శ్రీనివాస్ చారి ,శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు, పలువురు కౌన్సిలర్లు, వివిధ మండలాలకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి





కందుకూరు,మేజర్ న్యూస్ (మే 10): చేవేళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సరస్వతిగూడ గ్రామంలో కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, బూసరమోని యాదయ్య, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు గడపగడపకు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఉపాధి హామికూలీలతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉపాధి కూలీలకు 300 వందల రూపాయల నుండి 400 వందల రూపాయలు పెంచుతారని అన్నారు. ప్రతి పేద మహిళ కు సంవత్సరానికి 1 లక్ష రూపాయలు బ్యాంకులలో జమచే స్తారని అన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాలు ఆరు గ్యారంటీలకు అమలు చేస్తామని అన్నారు. చేవేళ్ల అభివృద్ధి చెందాంటే రంజిత్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రచారంలో గ్రామ అధ్యక్షుడు బూసరమోని మల్లేష్, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మూల హన్మంత్‌రెడ్డి, గోపిరెడ్డి బల్వంత్‌రెడ్డ, రాజిరెడ్డి, ఆనేగౌని పాండుగౌడ్, పాండురంగారెడ్డి, అల్వాల మహేందర్, కరుణాకర్‌రెడ్డి,గుల్వి సురేష్, పి.విజేందర్, రాకేష్, ఎండి.రహిం, శంకర్, ఎండి.ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

★★ చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థి గ డ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించాలని మండలంలోని సార్లరావులపల్లి, గుట్టలగడ్డతండా,పోతుబండ తండా, పోచమ్మగడ్డతండా, గుర్లబండ తండ గిరిజన గ్రామాలలో మండల ఎస్టీసెల్ అధ్యక్షులు ఇస్లావత్ శ్రీనునాయక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మాజీ అధ్యక్షుడు కృష్ణనాయక్, ప్రచార కమిటీ సభ్యులు సరికొండ మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల వర్గాలకు, గిరిజనలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జగదీష్, బి.బాలునాయక్, గోపాల్ నాయక్, రవి నాయక్, సంతోష్ నాయక్, జయేందర్ నాయక్, సంతోష్ నాయక్, గోపి నాయక్, శ్రీకాంత్ నాయక్, కె.కృష్ణ, వంశీ, జె.శివ, మోహన్, బిక్కు, రవిందర్, హరి పాల్గొన్నారు.

# బిజెపితోనే ప్రజలకు శ్రీరామరక్ష

## మామిడిపల్లిలో ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు



జల్ తల్లి, మేజర్ న్యూస్ (మే 10):దేశ ప్రజలకు బిజెపితోనే శ్రీరామరక్ష అని అన్నారు బడంగ్ పేట్ కార్పొరేషన్ ఓబిసి మోర్చా అధ్యక్షుడు పేరుమోని నరేష్ యాదవ్.లోక్ సభ ఎన్నికలలో భాగంగా చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లిలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేష్ యాదవ్ మాట్లాడుతూ. దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే కేంద్రంలో మరోసారి మోది ప్రభుత్వం బిజెపి రావాలన్నారు.బిఆర్ఎస్, కాంగ్రెస్ లు ఉచిత పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసిన మళ్లీ రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోది తోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు.కాంగ్రెస్ ఉచిత పథకాలను నమ్మి మామిడిపల్లి ప్రజలు మోసపోవద్దని సూచించారు.కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, మరోసారి దేశంలో నరేంద్ర మోదిని ప్రధానిని చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ గౌడ్ ,కోట్ల రంగనాథ్ ,గజ్జుల పద్మ రావు, ఈరంకి నర్సింహా గౌడ్, ఎండీ నయీమ్,కర్ణకోట జగదీష్, కోట్ల కృష్ణా,మంకాల శ్రీశైలం, ఆదిల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని ప్రతి ఒక్కరు ఆదరించాలి

## రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి తొండ రవి



శంకర్ పల్లి మేజర్ న్యూస్ (మే 10) : బిజెపి పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి తొండ రవి అన్నారు. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. శంకర్ పల్లిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మృాఎదు స్వభావి ,మంచి మనసున్న వ్యక్తి అని గుర్తు చేశారు. సమాజం పట్ల మంచి అవగాహన, సేవాగుణం గల విశ్వేశ్వర్ రెడ్డి సేవలు నియోజకవర్గానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బలపరిచి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రధాని మోడీ సేవలు దేశానికి ఎంతో అవసరమని, ముచ్చటగా మూడోసారి మోదీని గెలిపించి ఆయనను ప్రధానిని చేయాలని అన్నారు. ప్రధాని మోడీ తోనే దేశంలో సుస్థిరత తో పాటుగా అభివృాఎద్ధి వైపుగా భారతదేశం పయనిస్తుందని గుర్తు చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియం చేసుకొని బిజెపిని గెలిపించాలని ఆయన కోరారు. యువత బిజెపి పార్టీ వైపు ఉంటే రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంటుందని అన్నారు. డిజిటల్ ఇండియా కొరకు ప్రధానమంత్రి మోడీ ఎంతో కృాఎషి చేస్తున్నారని తెలిపారు. గత 60 సంవత్సరాల లో దేశం ఎంతో వెనుకబడిపోయిందని, బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక గత 60 సంవత్సరాలలో కానీ అభివృాఎద్ధి పనులు ఎన్నో జరగాయని గుర్తు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ 400 సీట్లు పైగా సాధించి గతంలో ఎన్నడు లేనివిధంగా ప్రజాపాలన కొనసాగిస్తుందని అన్నారు. మోడీ ప్రధానమంత్రిగా అయ్యాక, ప్రపంచం మొత్తం భారతదేశ వైపు చూస్తుందని, ఎన్నో దేశాలు కరోనా సమయంలో ప్రధానమంత్రి మోడీని సహాయం కోరాయని గుర్తు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి దేశ అభివృాఎద్ధిలో పాటుపడాలని అన్నారు. దేశంలో బిజెపి పార్టీ అధికారంలో ఉంటే ఎన్నో అద్భుతాలు జరుగుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 14 సీట్లు కచ్చితంగా బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# మాడ్గులలో ముమ్మరంగా బిజెపి ఇంటింటి ప్రచారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 10): మాడ్గుల మండలం కేంద్రంలో శుక్రవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్ధతుగా భారతీయ జనతాపార్టీ మండల ఉపాధ్యక్షులు ఎర్కలి కాటంగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి, బిజెపి మోర్చాల నాయకులతో కలిసి బిజెపి అభ్యర్థికి ఓట్లు వేసి కేంద్రంలో నరేంద్రమోది ప్రభుత్వ ఏర్పాటుకు తోడ్పాటునివ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు ఈరమల్ల శ్రీనివాస్‌గౌడ్, జక్కుల జంగయ్యయాదవ్, గౌని చంద్రశేఖర్‌గౌడ్, బెల్లంకొండ కృష్ణ, ఈర్లపల్లి మధు, కొత్తపల్లి యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మాటలు ప్రజల నమ్మడం లేదు

## ఎంపీపీ మంద జ్యోతిపాండు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 10): కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు చెప్పే కల్లిబొల్లి మాటలు ప్రజలు నమ్మడం లేదని ఎంపీపీ మంద జ్యోతిపాండు అన్నారు. చేవేళ్ళ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా,మరోసారి నరేంద్రమోడి ప్రధానమంత్రిని చేయాలనే సంక ల్పంతో శుక్రవారం కందుకూరు మండలం సార్లరావులపల్లి గ్రామ పంచాయతీ గిరిజన తండాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారం, ఉపాధి హామీ కూలీలతో మమేకమై కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... దేశం అభివృద్ధి సాధించాలంటే ప్రధాని నరేంద్రమోడి మూడవ సారి ప్రధానమంత్రి కావాలని కోరారు. చేవేళ్ళలో నీతి నిజాయితికి మారుపేరైనా కొండాను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

## విస్సా రాష్ట్ర కోఆర్డినేటర్ కిరణ్ కుమార్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 10): భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని భారత్ జోడో అభియాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం టంకరి రామ్‌రెడ్డి పంక్షన్‌హాల్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... ప్రజా సంక్షేమాన్ని సుస్థిర అభివృద్ధిని గాలికి వదిలేసి అధికారం కొరకు విద్వేషాలు రెచ్చకొడుతు సమాజాన్ని విచ్చిన్నం చేసే బీజేపీ పార్టీకకి ఓటు బుద్ధి చెప్పాలని అన్నారు. బీజేపీ పార్టీ పదేళ్ల అభివృద్ధిని విస్మరించి ప్రజల మధ్యన విద్వేషాలు రెచ్చగొడుతున్న మోడిని ఎన్నికలోళ్ల గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కంద పెద్ద నర్సింహ, కొమ్ము తిరుపతి, గండు నర్సింహ, కె.స్వప్న, కొమ్మగళ్ల జంగయ్య, ఆర్.చంద్, డేవిడ్, ఆలేటి కృష్ణ, మహేష్ చారీ, నర్సింహ, రవి, శ్రావణ్, పెద్ద రామయ్య, నర్సింహ, జగన్, రాములు, అంజయ్య, భిక్షపతి, మహేష్, భిక్షపతి, రాములు యోగీష్, సురేష్, మహేష్, హీరాలాల్, కృష్ణ నర్సింహ, శ్రీరాములు, యంఎ భాషా తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి : కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 10) : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పోరేషన్ ఐదవ వార్డు కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇచ్చి కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మనీష్‌గౌడ్, లక్ష్మణ్, గణేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బీజేపీ వైపే చూస్తున్నారు : కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 10) : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ పార్టీ వైపే చూస్తున్నారని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ ప్రాంతం అభివృద్ధి బీజేపీ నాయకత్వంలో పనిచేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. స్థానిక సమస్యలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి తెలుసని, పదవిలో లేనప్పుడే ఎంతో మంది బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తన సొంత నిధులతో ఆదుకున్నారన్నారు. కేంద్రంలోనూ బీజేపీ పార్టీ మూడవ సారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్థానికంగా సైతం బీజేపీ ఎంపీ ఉంటే చేవెళ్ల ఎంతో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని బీజేపీకి ఓటు వేసి పటిష్ట భారతదేశ నిర్మాణ ంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలి

**వికారాబాద్ నియోజకవర్గం సహాయ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ**



సమావేశంలో పాల్గొన్న అధికారులు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 10)ః పోలింగ్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలింగ్ ప్రక్రియనువిజయవంతంగా నిర్వహించాలని వికారాబాద్ నియోజకవర్గం సహాయ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వికారాబాద్ నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్, సెక్టోరల్ అధికారులతో పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది తొందరపాటుతో తప్పులు జరగకుండా రీపోలింగ్ కు అవకాశం రాకుండా నిర్వహించాలన్నారు. 4 సెక్టార్లకు ఒక అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లను నియమించడం జరిగిందని, ఏమైనా సందేహాలు ఉంటే వారిని సంప్రదించి సమస్యను నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. మే 12 న మేరీ ఏ నాట్ పాఠశాలలోని ఈవీఎంల పంపిణీ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామాగ్రిని సేకరించుకునేందుకు తొందరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది వెళ్ళినప్పుడు అక్కడ సౌకర్యాలను చూసుకొని, అక్కడ ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చే విధంగా సూచించాలని ఆయన తెలిపారు.

జిల్లాలోని 284 పోలింగ్ కేంద్రాలిన్నాయని, జిల్లాలోని 26 మంది సెక్టోరల్ అధికారులు తమకు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని ఆయన పేర్కొన్నారు. మే 13వ తేదీన పోలింగ్ కేంద్రాలకు తమకు నిర్దేశించిన సమయంలోపు వచ్చి ఉదయం ఐదు 5.30 గంటలకు మాక్ పోల్ జరిగేలా చూడాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రంలో చేపట్టాల్సిన పిఓ డైరీ, 17 ఏ రిజిస్టర్, 14 ఏ ఫారం, విజిట్ షీట్‌లను తప్పనిసరిగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి మల్లేశం, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్, జిల్లా మైనార్టీ అధికారి సుధారాణి, వికారాబాద్ మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ, జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ రామిరెడ్డిలు ఉన్నారు.

# రాగిడిని అధిక మెజారిటీతో గెలిపిస్తాం..

- బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం..
- ఫిర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి రవీందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండి సతీష్ గౌడ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 10)ః బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, నగర అధ్యక్షుడు బండారి రవీందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 16 డివిజన్ పరిధిలో బండి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని కెసిఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతోనే ప్రజలకు లబ్ధి చేకూరిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెను ఎక్కిన తర్వాత అమలు చేస్తానన్న హామీలు ఒకటి కూడా సక్రమంగా అమలు చేయలేదని ఘాటుగా విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచుతారని తెలిపారు. రాష్ట్రానికి ఇప్పటివరకు కేంద్రం లోని బీజేపీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలోని గ్రామాలు, పల్లెలు, పట్టణాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ సారాధ్యంలోనే అభివృద్ధి చెందాయని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని ఓరెత్తిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి కాలనీ వాసులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమిని గెలిపించాలి

- సిపిఐ రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 10)ః

మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలంటూ సీపీఐ ఆధ్వర్యర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ నేతృత్వంలో శుక్రవారం బోడుప్పల్ ఇందిరానగర్ నుంచి మేడిపల్లి వరకు ఈ ర్యాలీ కొనసాగింది.

ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ నిరంకుశ పాలన కొనసాగిస్తున్న బీజేపీని ఓడించి కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ గెలుపుకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని అన్నారు. మత ప్రాతిపదికన ఓట్లను కొల్లగొట్టి దేశంలో పాలన కొనసాగించాలను కుంటున్న బీజేపీ ఆటలు ఈ ఎన్నికలతో అంతం చేద్దామని ఓటర్లకు పిలుపునిచ్చారు. మల్కాజిగిరి లోక్సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ర్యాలీలో సీపీఐ జిల్లా నాయకురాలు జె. లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, నాయకులు వి.బి బాల్రాజ్, దండు రమేష్, సీహెచ్ మాధవి. కె. మహాలక్ష్మి, ఇస్తారి, కొమరయ్య, జ్యోతి, నర్సమ్మ, నాగరాజు, సోమరాజు, బొందయ్య, స్వామి, నరేష్, రఘు, మణిదీప్, బాబు, మధర్, సంపత్, వెంకటేష్, మల్లేష్, హరీష్, చిన్నబాబు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.





# పీర్జాదిగూడ మహిళ కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ఇంటింటికి ప్రచారం చేస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 10)ః మల్కాజిగిరి లోక్సభ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహిళ కాంగ్రెస్ పీర్జాదిగూడ శాఖ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్ కోరారు. ఎన్నికల నేపథ్యంలో పీర్జాదిగూడ 2వ డివిజన్ కాకతీయనగర్, ధరణి, సూర్యోదయ నగర్, సుదర్శన్ నగర్ కాలనీలలో శుక్రవారం పలువురు నాయకులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యువ నాయకుడు, సమర్ధవంతుడైన రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు ఇది సదవకాశమని, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ను బలపరచి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. దేశ కోసం తమ చివరి రక్తం బొట్టును ధారపోసిన ఇందిర, రాజీవ్ గాంధీల కుటుంబ రుణం ఓటుతో తీర్చుకుందామని విజ్ఞప్తి చేశారు. సువిశాల భారత దేశ భద్రత, సమగ్రత కాంగ్రెస్తోనే సాధ్యమని ఆమె ఓటర్లకు వివరించారు. ప్రచారంలో మహిళ నాయకురాళ్ళు నందిత గౌడ్, శారద గౌడ్, నాయకులు ప్రకాష్, ఆకుల రాజు గౌడ్, సుకుమార్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్, నిర్మల, లక్ష్మి, అనిత, యశోద తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పరిగి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ముజామిల్



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న పరిగి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ముజామిల్

పరిగి మేజర్ న్యూస్ (మే 10)ః పరిగి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ ముజామిల్ తన అనుచరులతో కలిసి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరిగి ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పరిగి వైస్ ప్రెసిడెంట్ ఎజాస్, వికారాబాద్ జిల్లా కార్యదర్శి నసీర్, అనిల్, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ మిర్జా మినాజ్ , అబ్దుల్లా, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో జరిగే కాంగ్రెస్ పార్టీ సభ స్థలాన్ని పరిశీలించిన స్పీకర్ తదితరులు

- నేడే ప్రియాంక గాంధీ రాకా



సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రముఖులు.

తాండూరు మేజర్ న్యూస్ (మే 10)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి నేడు శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి నాయకురాలు ప్రియాంక గాంధీ రానున్నారు. తాండూరు పట్టణ సమీపంలోనే విల్లియమున్ గ్రౌండ్ లో సభ స్థలాన్ని ఏర్పాటు చేశారు. ఈ సభ స్థలాన్ని శుక్రవారం నాడు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు:నరేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహరాజ్ తోపాటు పలువురు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ సభను సక్సెస్ చేయడం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సభకు దాదాపుగా లక్ష మందిని తరలించనున్నట్లు వెల్లడించారు. సభకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ గౌడ్, సురేందర్ రెడ్డి, సునీత సంపత్, పరిమిల, నీరజ బాల్ రెడ్డి, విజయదేవి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, బిజెపి పార్టీ అభ్యర్థి వ్యాపారవేతలు - వీరు ఓట్ల కోసం మాత్రమే ప్రజల్లో ఉంటారు -14వ వార్డు మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముద్రాజ్**



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 10): వ్యాపారవేతలతో పోటీ పడుతున్న బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ అని 14వ వార్డ్ మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ వార్డ్ మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్లో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చేవెళ్ల పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కి మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందినీ ఈ పార్లమెంట్ ఓటింగ్లో ఖచ్చితంగా బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ని దాదాపు రెండు లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి ఇప్పటివరకు హామీలు నెరవేర్చకుండా మళ్లీ అవే ఆరు హామీలు అమలు చేయకుండా చేశామని చెప్పుకుంటూ తిరుగుతున్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎలక్షన్ వస్తేనే ప్రజల్లో కనిపిస్తారు. ఆ తర్వాత కనిపించరు. బిజెపి పార్టీ తెలంగాణ చేవెళ్ల పార్లమెంటుకు నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారు. రాముడి పేరు చెప్పి రాజకీయా లబ్ధి పొందాలని చూస్తున్నారు. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి వారిని కలవాలంటే అపాయింట్మెంట్ ఉంటేనే కలవాలి, ఈ ఎలక్షన్ ఓటింగ్ వరకే అందుబాటులో ఉంటారు. తర్వాత ఎవరికి అపాయింట్మెంట్ ఇవ్వరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిజెపి పార్టీ అభ్యర్థి ఇద్దరు రెండు రెండే బడ వ్యాపారవేత్తలు ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజల గురించి పోరాడే సమయం వీరికి లేదు వీరిది వ్యాపార సామ్రాజ్యం రాజకీయంగా గెలిచి వ్యాపారంలో లబ్ది పొందాలని చూసేవారు. ఇద్దరు వ్యాపారవేతలతో పోటీ పడుతున్న బడుగు బలహీన వర్గాల బిసి బిడ్డ జ్ఞానేశ్వర్ కి అన్ని వర్గాల వారు ఓటేసి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ దండు గణేష్ కోరారు.

# బిఆర్ఎస్‌కు ఓటేస్తే కేసీఆర్ ప్రధానమంత్రి కాలేడు

**- ప్రజాసంక్షేమం, అభివృద్ధి విషయంలో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు దొందు దొందే - గ్యారెంటీల అమలుతో కాంగ్రెస్‌కు ప్రజాధరణను జీర్ణించుకోలేక అంతర్గతంగా ఒక్కటైన బిజెపి, బిఆర్ఎస్‌లు - ఎవరెన్ని కుయుక్తులు పన్నినా కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధానిగా కాంగ్రెస్‌కే అధికారం : మాడ్గుల జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 10): తెలంగాణలో భారత రాష్ట్రసమితికి ఓట్లు వేస్తే ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రధానమంత్రి కాలేడని, కేంద్రంలో మరోమారు బిజెపికి అధికారం కట్ట బెట్టడానికే బిఆర్ఎస్ తాపత్రయపడుతున్నట్లు మాడ్గుల మండల జడ్‌పిటిసి సభ్యులు, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. గడిచిన పదేండ్ల పాలనలో బిజెపి, తొమ్మిదిన్నరేండ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రజాసంక్షేమం, అభివృద్ధిని విస్మరించి ప్రజావిశ్వాసం కోల్పోయినట్లు ఆయన ఎద్దేవా చేశారు. మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లిలో శుక్రవారం జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసినప్పటికి నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుదేలైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న గ్యారెంటీ పథకాలతో అన్నివర్గాల నుండి లభిస్తున్న ఆధరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్‌పై బురదజల్లేందుకు బిజెపి, బిఆర్ఎస్‌లు కుయుక్తులు పన్నుతున్నా ప్రజలు వాటిని తిప్పికొట్టి లోక్‌సభ ఎన్నికల్లో ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వెంటనే మహిళలకు ఉచితబస్‌తో పాటు పేదలకు 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ బీమా అమలు చేసిందని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా గృహజ్యోతి పథకం అమలుకాలేదని, ఈ పథకం ద్వారా 200లోపు యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని, ఉమ్మడి జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పథకాలు అమలులోకి వస్తాయని జడ్‌పిటిసి ఉద్ఘాటించారు. అంతేగాకుండ రైతు సంక్షేమం కొరకు ఈ యేడాది ఆగస్ట్ 15 నాటికి రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డుల మంజూరు వంటి అనేక పథకాలు జూన్ 5 తర్వాత అర్హులైన పేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేయనున్నట్లు జడ్‌పిటిసి పేర్కొన్నారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలతో పాటు దేశవ్యాప్తంగా అత్యధిక స్థానాలను ప్రజల ఆధరాభిమానాలతో కాంగ్రెస్ అభ్యర్థులు కైవసం చేసుకొని కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధానిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

★మాజీ సర్పంచ్‌లు నాయకులు కెఎల్‌ఆర్ సమక్షంలో చేరిక



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 10): ఎన్నికల ప్రచారం మమ్మురం అవుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీలోని భారీగా వలసలు కొసాగుతున్నాయి. శుక్రవారం కందుకూరు మండలం నేదునూరు మాజీ ఎంపీటీసీ ఉన్ని వెంకటయ్య, సీనియర్ నాయకులు మూల సురేందర్‌రెడ్డి, కళ్యాణ్‌కార్ రూప్ చందర్, రావి చెట్టు మల్లేష్, ముచ్చర్ల లక్ష్మయ్య, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా కెఎల్‌ఆర్ మాట్లాడుతూ... చేవేళ్ళ పార్లమెంట్‌లో రంజిత్‌రెడ్డిని గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యమని అన్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డనేటర్ ఎండి అఫ్జల్‌బేగ్,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, డిల్లీ శ్రీధర్, సోలిపేట అమరేందర్‌రెడ్డి, మూల హన్మంత్‌రెడ్డి, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, అందుగుల సత్యనారాయణ, అనేగౌని పాండుగౌడ్, గ్రామ అధ్యక్షుడు సురేష్, విష్ణువర్ధన్‌రడ్డి, గడిగె రాములు గౌడ్, ఎగిరిశెట్టి నర్సింహ, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బల్వంత్‌రెడ్డి, సల్మాన్, మునావర్, సోహైల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ.. మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 10): నిరుపేదలకు నిలువెత్తు సాక్ష్యంగా ఎల్లప్పుడు ప్రజలకు అండాదండగా కాంగ్రెస్ పార్టీ అని మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో లోక్సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా గడపగడప ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోని వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. నిరుపేదలకు అండదండగా ఎల్లప్పుడూ నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక కార్పొరేటర్ బాలు నాయక్, బొర్రా జగన్ రెడ్డి, రాజు, శ్రీను, చందు నాయక్, గిరి, లాస్కార్, శంకర్, కిషన్,కావ్ శంకర్, రాజు,పెంటయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్

**-బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్**



మహేశ్వరం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20): కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నోటిఫికేషన్ వారి జీవితాలతో ఆడుకుంటుందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ అన్నారు. శని వారం రంగారెడ్డి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు యాదేశ్ అధ్యక్షతన నాగారంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ ,రాష్ట్ర అధ్యక్షుడు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్,జాతీయ కిసాన్ మోర్చా నాయకులు బస్వ. పాపయ్య గౌడ్ పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు మరియు పూర్వ కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం అనంతరం.... జిల్లా స్థితి తీర్మానం చేయడం జరిగిందివారు మాట్లాడుతూ.. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 150 రోజులు గడుస్తున్న ఉచిత బస్సు తప్ప ఎలాంటి గ్యారెంటీలు అమలు చేయకుండా పార్లమెంట్ ఎలక్షన్స్ కి రావడం పై తీవ్రంగా మండిపడ్డారు... నిరుద్యోగులకు నోటిఫికేషన్లు వేయకుండా వారి జీవితాలతో ఆడుకుంటుందని... అధికారంలోకి రాగానే 2 లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసిందనీ..24 గంటల కరెంట్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అన్నారు .మోడీ దేశానికి చేస్తున్న అభివృద్ధి గురించి పల్లె పల్లెను తెలియజేయాలని.... రాబోయేది మళ్లీ రామరాజ్యమేనని.. దానికి మన వంతు కృషి చేయాలని అన్నారు...ఈ యొక్క కార్యక్రమంలో...ఎంపీపీ కుండే.వెంకటేష్ బీ జెవైఎం రాష్ట్ర నాయకులుతరుణ్ రెడ్డి , గణేష్, పాండు , కె భగీరత్, పీ అశోక్, పి శ్రీశైలం ప్రధాన కార్యదర్శిలు బుర. దిలీప్ గౌడ్ రాజ.మల్లేష్ యువమోర్చా జిల్లా పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో కొండా సంగీతా రెడ్డి ప్రచారం



మహేశ్వరం మేజర్ న్యూస్ (మే 10) : చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా రెడ్డి వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. శుక్ర వారం తుక్కుగూడ మున్సిపాలిటీ బసవ్ గుడా తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె.. స్థానిక లంబాడా మహిళల వస్త్రాలను ధరించి వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృద్ధి పథంలో నడిపించొచ్చని కొండా సంగీతా రెడ్డి సూచించారు. ఈ ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులుభతదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుండే వెంకటేష్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి

**కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 10) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత వస్తుందని, తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 7 వ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్, బీజేపీలను నమ్మడం లేదన్నారు. బీఆర్ఎస్ తరపున ఎక్కడకువెళ్లినా విశేష స్పందన వస్తుందని వివరించారు. ఈ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ ఖాన్, నదీమ్, సావిత్రి, మస్తాన్, షరీఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బసవ జయంతి వేడుకలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 10): మహాత్మా బసవేశ్వరుని జయంతి దౌల్తాబాద్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో బసవేశ్వరుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ సమాజ మండల అధ్యక్షుడు నాగభూషణం, యువజన అధ్యక్షుడు అవుటి రాకేష్ శర్మ, మాట్లాడుతూ... బసవేశ్వరుడు ఒక వర్గానికి ఒక కులానికి మాత్రమే చెందిన వాడు కాదని బసవేశ్వరుడు అందరివాడని ఏలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమానమేనని ఒక మంచి మార్గానికి మార్గదర్శకమే బసవేశ్వరుడని అన్నారు. అప్పట్లో ఎలాంటి ప్రభుత్వాలు రాజ్యాంగం లేని సమయంలోనే రాజ్యము రాజు మంత్రి అని పరిపాలన చాకచక్యంగా సాగించారని అంతటి మహాత్ముడైన బసవేశ్వరుని మార్గాన్ని మనమందరము నడవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షులు జంగం వీరన్న, మండలాధ్యక్షుడు నాగభూషణం, యువజన అధ్యక్షుడు రాకేష్ శర్మ, ఉపాధ్యక్షులు వీరన్న, ప్రధాన కార్యదర్శి వీరేందర్, సమాజం నియోజకవర్గ కమిటీ ఉప అధ్యక్షులు సోమ్మయ్య,శరణయ్య, మల్లేశం, యువజన ఉపాధ్యక్షులు వీరేష్,మోహన్ రెడ్డి,మల్లేశం,శివకుమార్,జగదీష్,విశ్వనాథ్, మండలంలోని అన్ని గ్రామాల వీరశైవలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించాలి

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలిపించాలి
- సిపిఎం నాయకులు ప్రచారం



దోమ, మేజర్‌న్యూస్ (మే 10): సిపిఎం ఆధ్వర్యంలో నేడు బ్రాహ్మణ్ పల్లి, దిర్సంపల్లి గ్రామంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని శుక్రవారం నాడు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య మాట్లాడుతూ... బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో ప్రజలకు, రైతులకు, కార్మికులకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. జై జవాన్ జై కిసాన్ అంటూనే రైతులను, సైనికులను బిజెపి పొట్టన పెట్టుకున్నది. కార్మికుల హక్కులు కాలరాశారు. పేద,మధ్యతరగతి ప్రజలపై విపరీతంగా భారాలు మోపారు. దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు చేశారు. మహిళలపై లైంగిక దాడి చేసే వారికి మద్దతుగా నిలిచారు. ప్రశ్నించే వారిని ప్రజాస్వామ్య హక్కులు కావాలన్నా వారి మీద దేశద్రోహి ముద్రవేసి జైల్లో నిర్బంధించారు. టీవీ ఛానల్ ను కబ్జా చేసి ప్రజలకు నిజాలు తెలియకుండా జాగ్రత్త పడ్డారు. దేశాన్ని బీజేపీ ప్రభుత్వం అదాని,అంబానీ పేరడుగా మార్చేసింది. అందుకని వారి బిజెపి బంధికాన నుండి మన దేశాన్ని దేశ ప్రజలను కాపాడాలంటే బిజెపి ఓడించాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎహ్. సత్యయ్య, మహిపాల్ రెడ్డి, సీఎహ్. సత్యయ్య, రఘురామ్,శేఖర్, ప్రభు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 10): పార్లమెంటు ఎన్నికలలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీరియల్ నంబర్ 3నంబర్ పై ఓటేసి రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపియాలని ఓటర్లు ను తెలియపరిచారు. ఎమ్మెల్యే ఎలక్షన్‌లో ఎలా భారీగా మెజారిటీ వచ్చిందో అంతకన్నా ఎక్కువ మెజార్టీ రావాలని తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే 5హామీలు అమలు చేసిందని, మరొక హామీ రైతు రుణమాఫీ 2లక్షల రూపాయలు ఆగస్టు 15తేది వరకు కాంగ్రెస్ పార్టీ తప్పకుండా చేస్తుందన్నారు. ఎప్పుడు లేని విదంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించామని, గృహలకు ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, 10 లక్షల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ, ఇంకా మరెన్నో ప్రజలకు ఉపయోగా పడే కార్యక్రమాలు 100 రోజుల్లోనే చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ కనకం మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు రాంలాల్, బాల్ రెడ్డి, వినోద్, సతీష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ రావడం పక్కా

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కృష్ణయ్య



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 10): ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీని, పార్టీ అభ్యర్థుల్ని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించాలని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కృష్ణయ్య పిలుపుని చ్చారు. వికారాబాద్ నియోజకవర్గంలో కార్మికులల్లో, ఉద్యోగులల్లో, గ్రామాలల్లో, తండలల్లో, ప్రచారం నిర్వహిస్తున్నామని, వారి నుండి మంచి స్పందన వస్తుందని బిఆర్ఎస్ పార్టీకి వికారాబాద్ నియోజక వర్గంలో మంచి మెజార్టీ వస్తుందని కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, చేసినట్టు గా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూన్న రని విమర్శిం చారు, కొంతమంది కుల సంఘ నాయకులు మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీకి, చెన్నయ్య మాల కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్నట్లుగా ప్రకటించారని, వీరి వెనుకాల మాల -మాదిగలు ,లేరని మాల -మదిగలందరూ కలిసి బిఆర్ఎస్ పార్టీకి మద్దతి స్తున్నారని, కృష్ణయ్య తెలియజేశారు. కొంతమంది కుల సంఘ నాయకులు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు, అమ్ముడుపోయి మాల-మాదిగ కులస్తుల ఆత్మాభి మానాన్ని, వాళ్ళ కాళ్ళ దగ్గర తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నదని, ఇందుకు కారణం గతంలో 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన లో అమలు చేసిన అనేక ప్రజా సంక్షేమ పథకాలని, గుర్తు చేశారు. చేవెళ్ల ప్రజలు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీని మతం పేరు తో రాజకీయాలు చేస్తున్న బిజెపి పార్టీ అభ్యర్థుల్ని చిత్తుచిత్తుగా ఓడించాలని, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారిని, భారి మెజార్టీతో గెలిపించా లని,కృష్ణయ్య పిలుపునిచ్చారు ఈ కార్యక్రంలో, దేవియనాయక్, చందర్ నాయక్, పుతిలిబాయ్, లోక్యనాయక్, రాములు,అంజయ్య. లు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 10): కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అనారోగ్యంతో కోలుకోవడంతో కాంగ్రెస్ నాయకులు నిరుపేదలకు నిత్యావసరుకులు పంపిణీ చేశారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, సాయి తదితరులు కొడంగల్ పట్టణంలో 11 మంది నిరుపేదలకు 10 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందించారు.

## మల్కాజిగిరి ఎన్నికల కాంగ్రెస్ న్యాయ పాత్ర ప్రచారకర్తగా ఐవైసి అధికార ప్రతినిధి బాలగోని అరుణ్ రాజు గౌడ్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 10) : ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలగోని అరుణ్ రాజు గౌడ్‌ను మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ న్యాయ పాత్ర ప్రచారకర్తగా నియమిస్తూ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి.వి.శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్టీ అభ్యునతికి ఇండియా యూత్ కాంగ్రెస్ అధికారులను కాంగ్రెస్ న్యాయ పాత్ర ప్రచారకర్తలుగా నియమించినట్లు పేర్కొన్నారు. ఇందులో పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడకు చెందిన బాలగోని అరుణ్ రాజు గౌడ్‌ను మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల న్యాయ పాత్ర ప్రచారకర్తగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అరుణ్ రాజు గౌడ్ మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునిత మహేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమ వ్యక్తం చేశారు. తనను కాంగ్రెస్ న్యాయ పాత్ర ప్రచారకర్తగా నియమించిన అధ్యక్షుడు బి.వి.శ్రీనివాస్‌కు, పార్టీ పెద్దలకు సీనియర్లకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## అధిక విద్యావంతుడు, మంచి వ్యక్తిత్వం ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

బిజెపి రాష్ట్ర నాయకుడు బి. జనార్దన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకుడు బి. జనార్దన్ రెడ్డి

వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 10):
అధిక విద్యా వంతుడు, మంచి వ్యక్తిత్వం ఉన్న చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని అధిక మెజార్టీ తో గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు బి. జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎపి కళాశాల గ్రౌండ్ లో విలేకరులతో మాట్లాడుతూ... మచ్చ లేని నిస్వార్ధపరుడు కొండా విశ్వశ్వర్ రెడ్డి ని చేవెళ్ల ఎంపి గా గెలుపుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ గాలి వీస్తుందని, చేవెళ్ల లో కూడా బిజెపి గెలుపును ఎవరు ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా గెలుపు నకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చెయ్యాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు, సీనియర్ నాయకులు కంచర్ల ప్రకాష్, కెపి రాజు, నరేష్ మహారాజ్, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రమేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలే నా బలం,నా బలగం:ఎమ్మెల్యే సబితారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితఇంద్ర రెడ్డి

మహేశ్వర మేజర్ న్యూస్(ఏప్రిల్ 20): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నా బలం నా బలగం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ళ లోక్ సభ ఎన్నికల సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తలసమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...పార్టీ అధికారంలో లేకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సైనికుల వలె పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కొంత మంది నాయకులు పార్టీ వీడిన చెక్కు చెదరని క్యాడర్ తో అహర్నిశలు కష్టపడాలని ఏ పార్టీకి లేనంత మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ ఉన్నారని,కార్యకర్తలే నా బలగం..నా బల , మీకు ఏ ఆపదొచ్చినా ఏ అర్ధరాత్రి అపరాత్రి అయిన నాకు ఫోన్ చేసినా మెసేజ్ చేసినా మీకు స్పందిస్తానని క్యాడర్ కి ధైర్యం చెప్పారు.చేవెళ్ళ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించినటువంటి బహుజన జాతి బిడ్డ, ముదిరాజ్ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం అందరూ పని చేయాలని మీరందరూ కూడా కారు గుర్తుకు ఓటు వేసి భారీ నుంచి అతి భారీ మెజార్టీతో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గెలిపించి మన కేసీఆర్ కి చేవెళ్ల పార్లమెంట్ సీట్ను కానుకగా ఇద్దామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యకర్తలకి పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించవలసిన వ్యూహాన్ని దశ దిశని నిర్దేశించి ఎవరు కూడా అదే రెపడాల్సిన అవసరం లేదు పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగించబోతుంది అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్లో ఒక బీసీ అభ్యర్థి ముదిరాజ్ జాతిబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించగానే జాతీయ పార్టీల అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఇప్పటికే చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయం ఖాయం అయిపోయిందని మెజార్టీ కోసం మాత్రమే పోరాడాలని కార్యకర్తలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు జై లక్ష్మయ్య యాదవ్, కౌన్సిలర్లు బాదవత్ రవి నాయక్, రెడ్డిగళ్ళ సుమన్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, యూత్ అధ్యక్షులు సామెల్ రాజ్,నాయకులు బాట సురేష్, బేగరి సురేష్, బుచ్చిరెడ్డి, నరసింహ, వీరేశం, శ్రీలత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఖర్చుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలి

● వ్యయ పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్ర





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (మే 10): పార్లమెంటు ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యయ పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్ర అన్నారు. శుక్రవారం లోక సభ ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏంసిసి, ఎన్జిఆర్ ఎస్, ఎలక్షన్ కంట్రోల్ రూమ్, సివిజిల్, ఏంసిఏంసి కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులవివరాలను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజీవ్ చావర అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను, రిపోర్ట్ లను పరిశీలించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, ఎస్ ఎస్ సి అకౌంటింగ్ టీం సభ్యులు సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద చూపించాలని , జిల్లా లో నియోజకవర్గాల వారిగా ఎన్నికలకు సంబంధించి కర్చుల వివరాలు పూర్తి సమాచారము అందించాలని అధికారులకు ఆదేశించారు. సి విజిల్ యాప్, టోల్ ఫ్రే నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవేన్స్ కమిటీ సెంటర్ మరియు మీడియా సెంటర్ లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి రిజిస్టర్లను చెక్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్వాడ్, ఎస్ఎస్టీ బృందాలను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంట్రోల్ రూంలో ఏర్పాటు చెసిన స్క్రీన్లను పర్యవేక్షించారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో చేసిన ప్రకటనలకు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారి దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని సోషల్ మీడియా పై పటిష్టంగా నిఘా ఉండాలన్నారు. వ్యయ పరిశీలకుల తో పాటు లో డి ఆర్ డి ఏ శ్రీనివాస్,అన్ని టీంల నోడల్ అధికారులు, ఎం.సి.ఎం.సి నోడల్ అధికారి చెన్నమ్మ, ఎల్డిఏం రాంబాబు, జిల్లా గ్రంథాలయ సమస్థ కార్యదర్శి సురేష్, ఎ ఓ మహేందర్, ఎన్నికల విభాగం శ్రీనివాస్, నర్సింహా రెడ్డి, ఇడిఏం మహామూద్, అకౌంటింగ్ టీం సబ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

● మే 13న, జరిగే ఎన్నికలలో 100 శాతం ఓటింగ్ నమోదు చేద్దాం..! ● రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుందాం ● మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకుందాం ● ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకుందాం
● జిల్లా ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబ శివరావు



నోడల్ అధికారి సాంభశివరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 10): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనది. భారతదేశంలో నివాసముంటూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించింది.కనుక ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛ గా ఓటు హక్కును వినియోగించుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబ శివ రావు అన్నారు.ఓటింగ్ శాతం పెంపే లక్ష్యంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని షామిర్ పేట్,మేడ్చల్,మూడు చింతల పల్లి,కీసర,ఘట్కేసర్ మండలాల్లోని 61 గ్రామ పంచాయతీ లలో, మే 13 న, జరిగే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించు కొని ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకో వడానికి, జిల్లాలోఉన్న 118 గ్రామ సమాఖ్య ల ద్వారా.. 100 కి నూరు శాతం ఓటింగ్ నమోదు అయ్యేలా ప్రజలకు అవగాహన చైతన్య ర్యాలీ లు శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశాను సారము జిల్లాలోని 3, 384 స్వయం సహాయక సంఘాల ద్వారా సుమా రు పదివేలపై చిలుకు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబ శివరావు పేర్కొన్నారు. గ్రామాలలో ఓటరు చైతన్య ర్యాలీల ద్వారా ఓటర్లను చైతన్య పరుస్తూ సమావేశా లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసారు. గ్రామంలోని ఓటర్లు అందరూ నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగేలా అవగాహన కల్పించడం జరిగినది. అదే విధంగా ఓటర్లతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం వలన ప్రతి ఒక్కరినీ ఆలోచించేటట్లు సమావేశాలు జరిగాయి. అన్ని గ్రామాలలో మహిళ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు చైతన్య ర్యాలీలు నిర్వహించడం జరిగింది.మే 13 న జరిగే ఎన్నికల్లో 100 శాతం ఓటింగ్ నమోదు చేద్దాం! అని, రాజ్యాంగ కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుందాం.. ఓటుకు నోటుకు దూరంగా ఉందాం.. మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం!అని జిల్లా ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబ శివరావు పేర్కొన్నారు.

# బీజేపీతోనే దేశం సుభిక్షం

● చేవేళ్లలో కొండా గెలుపు తధ్యం
● జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న
బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి

మహేశ్వరం,మేజర్న్యూస్(మే 10): భారత దేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ పాలన మళ్ళీరావాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మన్సాన్పల్లి చౌరస్తాలో విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ....దేశ ప్రజలందరి ఆకాంక్షను నెరవేర్చడంలో సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించడంలో మోడీ విజయ సాధించారని అన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రతి అభివృద్దిలో కేంద్ర ప్రభుత్వం నిధులే ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వాల నిధులు లేవని తెలిపారు.పోస్టల్ బ్యాలేట్ ఓటింగ్లో బీజేపియే ముందుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిల పేరుతో ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని , ఇప్పుడు మరోసారి మోసం చేయడాని కి వస్తున్నారని ప్రజలు కాంగ్రెస్ తగిన గుణపాఠం చేప్తారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు మారుస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.ప్రపంచంలోనే నెంబర్ వన్గా భారత్ నిలించిదని ,కొన్ని పార్టీలు బీజేపీ ఉంటే దేశంలో తమ మనుగాడ చెల్లదని బీజేపీపై బురదజల్లే యత్నం చేస్తున్నాయని అన్నారు.రాబోయేది ఫిర్ ఏక్బార్ మోడీ సర్కార్ అన్నా తెలిపారు.ఈ కార్యక్రమంలోబీజేపీ జాతీయ నాయకులు పాపయ్యగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్యయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ యాదవ్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు టి యాధిష్, మండల పార్టీ అధ్యక్షుడు మాధవాచారీ, దేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ కార్పొరేషన్లో బీజేపీ దే హవా

చేవేళ్ల ఎంపీగా కేవీఆర్ దే ఘన విజయం.. అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్ (మే 10): మీర్పేట్ కార్పొరేషన్లో పలువురు యువకులు కండువా కప్పుకోవడంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల, కార్పొరేటర్లదే హవా. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ కార్పొరేషన్ 35వ డివిజన్ నుంచి పలువురు యువకులు బీజేపీలో చేరారు. బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ ముదిరాజ్, ఎంఎంసీ యువమోర్చా నాయకులు గుమ్మాల మనీష్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో నాదర్గుల్ పార్టీ కార్యాలయం లో పలువురు యువకులు కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన యువకులకు యువమోర్చాలో సౌముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి విజయం కోసం కృషి చేయాలని కోరారు. ప్రధాని నరేంద్రమోడీజీపై విశ్వాసం, నమ్మకంతో దేశప్రజలు ఉన్నారని... తెలంగాణలోనూ డబుల్ డిజిట్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు శ్రీరాములు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ దేవేందర్ రెడ్డి, సహా పార్టీలో చేరిన రాజేశ్, రాజు, నర్సింగ్, సంతోష్, విష్ణు, అంజి, శివ, ప్రసాద్ సహా పలువురు యువకులు ఉన్నారు.

# ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు



దోమ, మేజర్ న్యూస్ (మే 10): దోమ మండల పరిధిలోని దిర్సనీ పల్లి గ్రామం లో మహాత్మా బసవేశ్వర జయంతి కన్నుల పండువగా జరుపుకున్నారు.స్వామి వారికి పూజ కార్యక్రమ జరిపి గుర్రపు వాహనంపై ఊరేగింపు చేశారు. అనంతరం వీరాశైవుల సంప్రదాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళిన గొప్ప భక్తుడు మహా మానవతావాది, లింగయత్ల కోసం ఎన్నో పోరాటాలు చేసిన తొలి వీరుడుగా గుర్తుచేసుకున్నా రు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వీరశైవులు, ప్రజలు పాల్గొన్నారు.

# కార్పోరేట్ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

● ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులు ఈ నెలాఖరు లోగా దరఖాస్తు చేసుకోవాలి

● జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్ కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే 10): మేడ్చల్ - మల్కాజి గిరి జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి సంభందించి కార్పొరేట్ కళాశాలలో ప్రవేశానికి, పదవ తరగతిలో 7 జీ.పీ.ఏ ఆ పైన పొందిన ప్రభుత్వ, ఎయిడెడ్, గురుకుల, ప్రభుత్వ వసతి గృహాలలో చదివిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థుల నుంచి ఆన్లైన్ లో ఈ నెల 15 నుంచి 30 వరకు ఇ - పాస్ వెబ్సైట్ (ఙ్జూఃజ్ఝ్ఝఇ్టటట.ఛిజజ.జౌ౨.జీఁ) ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్ కోరారు. శుక్రవారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, మొదటి విడత ఎంపికైన విద్యార్థుల జాబితా అప్లికేషన్లను వచ్చే నెల 3న, ప్రకటిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్స్, విద్యార్థుల కన్ఫర్మేషన్ వచ్చే నెల 6న, జరుగుతుందని కూడా వినోద్ కుమార్ వివరించారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన గురుదోట్ల తాండా వాసులు



కాంగ్రెస్ పార్టీలో చేరిన గురుదోట్ల నాయకులు

వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 10): ధారూర్ మండల పరిధిలోని గురుదోట్ల గ్రామానికి చెందిన వత్యమాన్‌సింగ్‌తో పాటు యువకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధారూర్ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో ఇందిరా గాంధీ పేదలకు ఇళ్లు, భూములను ఇచ్చి వారిని ఆదుకుందని అన్నారు. ఆమె సేవలు పేదల ప్రజలు ఎన్నాటికి మరువలేరని గుర్తు చేశారు. పేదలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. అందుకుగాను తమ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు గురుదోట్ల గ్రామ యువకులు ఉన్నారు.

# మాదిగలు మూకుమ్మడిగా బిజెపికి మద్దతు

● కొండా గెలుపును ఎవరు ఆపలేరు ● మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ



వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 10): భారతీయ జనతా పార్టీ బలపరిచిన చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించి భారత ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాల ఇవ్వాలంటే మే 13న జరగబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు పైన ఓటేసి ఘనంగా గెలిపించే బాధ్యత ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తీసుకొని బిజెపికి ఓటు వేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ కోరారు. శుక్రవారం వికారాబాద్, పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలైన కామారెడ్డి గూడా అనంతగిరి పల్లి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానేం నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్ ఎంఆర్పీఎస్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి జిల్లాలో 144 సెక్షన్ అమలు

## జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



వికారాబాద్‌జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (మే 10): 13న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలకు సంబందించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా నేడు సాయంత్రం 13 సాయంత్రం 6:00 గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరు కూడా నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగవద్దన్నారు. జిల్లాలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధమన్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవ్వరు కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ ఎవ్వరు కూడా గుమికుడి ఉండవద్దన్నారు. పోలింగ్ స్టేషన్ దగ్గరలో ఉన్న 100 మీటర్స్ లైన్స్ దాటి ఎవ్వరు లోపలికి రావద్దని తెలిపారు. జిల్లాలో ప్రజలు ఇట్టి విషయం పైన దృష్టి సరించి పోలీస్ అధికారులకు సహకరించాలన్నారు. ఎవరైనా అధికారుల నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేసే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఘనంగా మహాత్మా బసవేశ్వరుని జయంతి వేడుకలు



బసవేశ్వరుని జయంతి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 10): కుల్కచర్ల మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణంలో శుక్రవారం మహాత్మ బసవేశ్వరుని 891వ జయంతి సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సమాజంలో కుల, వర్ణ, లింగ బేధాలు లేవని అందరు సమానమేనని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుడు అన్నారు. ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగయత్ సమాజం మండల అధ్యక్షుడు చంద్రయ్య, స్థానిక ఎంపీటీసీ ఆనందం, రాజు, అంగడి సురేష్, చంద్రశేఖర్, చంద్రకాంత్, శంకర్, ప్రవీణ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 10):
కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అంగూర్ నాయక్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని గోరిగడ్డ తండాలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..అభివృద్ధి అంటే కేసీఆర్ సర్కార్ దేనని,పదేండ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని వర్షం వ్యక్తం చేశారు.కేసీఆర్ పాలనలో పుష్కలంగా సాగునీరు, 24 గంటల కరెంటు ఇచ్చారని, రైతుబంధు సకాలంలో అందించారని, పేదల సంక్షేమానికి అనేక పథకాలతో చేయూతనిచ్చి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు.కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానాలు మరోసారి నమ్మొద్దని సూచించారు.భారీ మెజార్టీతో కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గణేష్, నరేందర్, చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్స్‌లో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

● ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి

కుల్కచర్ల మేజర్ న్యూస్ (మే 10):
తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి షెడ్యూల్ విడుదలైంది. ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-24లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 10వ తేదీ నుండి 31మే 2024 మధ్య ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులుhttps://www.tsmodelschools.com/ లింకు ద్వారా విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించండి

● అఖిల భారత గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకి రామ్ చౌహాన్



ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 10): చేవెళ్ల అభివృద్ధి కోసం ఎంపీగా కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని మాజీ సర్పంచ్, అఖిల భారత గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకిరామ్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో బిజెపి నాయకులతో కలిసి ఆయన దుకాణాల వ్యాపారస్తులను కలిసి కొండకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి కొండను ఎంపీగా గెలిపించి భారతీయ జనతా పార్టీని ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలే రాములు, ఏదుల వెంకన్న, శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డ కాంగ్రెస్ అడ్డ అభివృద్ధికి కేరాఫ్ కాంగ్రెస్

● పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ బావుటా కాయం

● జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా



ప్రచారం చేస్తున్న నాయకులు

యాలాల మేజర్ న్యూస్ :(మే 10): మండల కేంద్రంలో అభివృద్ధికి నిదర్శనమైన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండల వ్యాప్తంగా అభివృద్ధి పరవళ్ళు తొక్కుతుందని వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించడమే లక్ష్యంగా శుక్రవారం యాలాల మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీ సోదరులకు,ప్రజలకు పెద్ద ఎత్తున పార్టీ ప్రచారం నిర్వహించి వారిని చైతన్యపరిచి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొందరిది కాదని అందరిదని ఈ సందర్భంగా వారు అన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్ని చైతన్య పరుచడంతో పాటు ఈవీఎం మిషన్ గ్రామస్తులకు పరిచయం చేయడం జరిగిందన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ విజయభావుట ఎగురవేయడం ఖాయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ విధంగా విజయం సాధించిందో అదే తరహాలో పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ విజయ కాయం అన్నారు.

# ధరలపై నియంత్రణ లేక పేదల జీవితాలు దుర్భరం చేసిన బిజెపి ప్రభుత్వం

- ఇర్విన్, ఆర్కపల్లి , మాడ్గులలో కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లు రవి రోడ్ షో
- బడుగు,బలహీనవర్గాల జీవితాలు మారాలంటే కేంద్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి
- ఎంపి అభ్యర్థి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 10): బడుగు, బలహీన వర్గాల జీవితాలు మారాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే పేదలందరికి సంక్షేమ పథకాలు దక్కాయని,కేంద్రంలో గడిచిన పదేండ్ల బిజెపి ప్రభుత్వ పాలనలో నిత్యావసరాలు, పెట్రో, డిజిల్ ధరల పెంపుతో సామాన్య, మధ్యతరగతివర్గాల జీవితాలు దుర్భరమయ్యాయని, ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా కాంగ్రెస్‌కు మద్ధతివ్వాలని వారు కోరారు. మాడ్గుల మండలం ఇర్విన్, ఆర్కపల్లి , మాడ్గులలో గురువారం రాత్రి కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎంపి అభ్యర్థి మల్లు రవితో పాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్‌కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, సుద్ధపల్లి మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి , ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరుకాగా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో

ఈ సందర్భంగా ఇర్విన్‌లో మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో, ఆర్కపల్లిలో గ్రామ తాజామాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి (దేవుడు శ్రీను),కిసాన్‌సెల్ మండల మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి, కాంగ్రెస్ నేతలకు ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా మాడ్గుల మండల కేంద్రంలో టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి, ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతలకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు పదేండ్ల కాలంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా చేతి గుర్తుకు ఓట్లు వేసి బిఆర్‌ఎస్, బిజెపిలకు గుణపాఠం చెప్పాలని కోరారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో కలకొండ తాజామాజీ సర్పంచ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండలాధ్యక్షులు గౌర్రె రవీందర్‌రెడ్డి, బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ ఎస్సిసెల్ మండలాధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య, అందుగుల మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, అవురుపల్లి మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్‌లు పల్లేటి జంగమ్మయాదయ్య, తోట చంద్రయ్యయాదవ్, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ, గుడితాండ మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, కాంగ్రెస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, కాంగ్రెస్ బిసిసెల్ మండలాధ్యక్షులు గునిగంటి నిరంజన్‌గౌడ్, ఉపాధ్యక్షులు బాలమోని వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ మైనార్టీసెల్ మండలాధ్యక్షులు సయ్యద్ మీర్, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్, బాషనాయక్, సత్యంయాదవ్, కొండల్‌గౌడ్ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

**రంజిత్ రెడ్డికి మద్దతుగా జల్ పల్లి, శ్రీరామ కాలనీలో కేఎల్ఆర్ రోడ్ షో**





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 10):కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ లో గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా కేఎల్ఆర్ రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. రాబోయే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీలో అనేకమంది పేద ప్రజలు నివసిస్తున్నారన్నారు.గత ప్రభుత్వం తప్పిదాల వల్ల మున్సిపాలిటీలో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నగరానికి దగ్గరగా ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే ఇక్కడున్న పేద ప్రజలను ఓటు బ్యాంకుకే వాడుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారంటీలు ఇప్పటికే అమలు అయ్యాయన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ గ్యారంటీలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.ప్రతి పేద కుటుంబానికి ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించే బాధ్యత తమదన్నారు. అలాగే 200 యూనిట్ల లోపు కరెంటు ఉచితంగా ఇస్తున్నామని,500 కే గ్యాస్ సిలిండర్ ఇచ్చేది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలకు సూచించారు.వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్,బిజెపి లకు తగిన గుణపాఠం చెప్పి, చేయి గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్,తయ్యబ్ దయాని,కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, బుడుమల యాదగిరి, మన్నా రవికుమార్, బాబు,నవీన్ గౌడ్,నవాజ్, బాలాజీ,మల్లికార్జున్,శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలంతా ప్రశ్నించే గొంతుక ఆర్.ఎస్.పిని పార్లమెంట్‌కు పంపాలి

- ఇచ్చిన హామిలను నెరవేర్చని బిజెపి, కాంగ్రెస్‌లకు ఈ ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెప్తారు - అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసింది, చేసేది బిఆర్‌ఎస్ పార్టే - ఈ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలంతా బిఆర్‌ఎస్‌కు మద్ధతిచ్చి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలి

- చంద్రాయన్‌పల్లిలో ఇంటింటి ప్రచారంలో బిఆర్‌ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 10): కేంద్రంలో దశాబ్ధాల కాలంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయంలో వివక్షకు గురైన తెలంగాణను ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం గడిచిన తొమ్మిదిన్నరేండ్ల కాలంగా అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన ఘనత భారత రాష్ట్రసమితికే దక్కిందని బిఆర్‌ఎస్ మాడ్గుల మండల అధ్యక్షులు , ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని నరేంద్రమోది ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామిలను విస్మరించి ఈ లోక్‌సభ ఎన్నికల్లో మరోమారు లబ్ధిపొందేందుకు ప్రజలను మభ్యపెట్టజూస్తున్నట్లు విమర్శించారు. మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్.కుమార్‌కు మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్‌ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి హాజరై గ్రామసమీపంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు చేరుకొని మాట్లాడుతూ నరేంద్రమోది ప్రభుత్వం ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్లకు మేలు చేసేవారని, పేదల ప్రతి బ్యాంకు ఖాతాలో 15లక్షల రూపాయలు వేస్తామన్న హామి పదేండ్ల కాలంగా విస్మరించినట్లు విమర్శించారు. తెలంగాణ నుండి పన్నుల రూపంలో కోట్ల రూపాయలు నిధులు తీసుకున్న బిజెపి ప్రభుత్వం తెలంగాణకు మాత్రం అరకొరగా నిధులిచ్చి సవతితల్లీ ప్రేమ చూపినట్లు మండిపడ్డారు. అదేవిధంగా పెట్రో, డిజిల్ ధరలు, నిత్యావసరాల ధరలను నియంత్రించడంలో కేంద్రం పూర్తిగా విఫలం కావడం వల్ల దేశంలోని పేద, మధ్యతరగతివర్గాల ప్రజలపై పెనుభారం పడ్డట్లు జైపాల్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 4వేల రూపాయల ఫించన్, మహిళలకు 2500 , ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్లు, రైతులకు రైతుభరోసా, వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని నాలుగు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామిలు పూర్తిగా అమలుకాలేదన్నారు. మన ప్రాంతం అభివృద్ధి కావాలంటే ప్రశ్నించే గొంతుక డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని జైపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. పేద కుటుంబానికి చెందిన ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో గురుకుల పాఠశాలల సెక్రటరీగా పనిచేసి పదిలక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని ఏమిరెడ్డి కొనియాడారు. ఉన్నతస్థాయి ఉద్యోగాన్ని త్యజించి బిఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అడుగుజాడల్లో ప్రజాసేవకు ముందుకువచ్చిన ప్రవీణ్‌కుమార్‌కు ప్రజలంతా బాసటగా నిలిచి ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వసంతమల్లేష్, బిఆర్‌ఎస్ నాయకులు పడాల తానయ్య, గడుసు తానయ్య, గడుసు పురుషోత్తం, బైకని కృష్ణయ్య,బైకని రాజు, పడాల శరవంద, పడాల చంద్రయ్య, ఎలుగుల కొండల్, గిర్ధవార్ తానయ్య, మెండే తానయ్య, అల్లే రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

**★మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్,ఏఎంసీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 10): చేవేళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ సురసాని సురేందర్‌రెడ్డిలు కోరారు. శుక్రవారం కందుకూరు మండలం సార్లరావులపల్లి, సాయిరెడ్డిగూడ, ముచ్చర్ల గ్రామాలలో బీఆర్ ఎస్ అభ్యర్థి కాసాని గెలుపును కోరుతూ పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీ నర్సింహరెడ్డి, ఆనేగౌని అంజనేయులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్ చేవేళ్ళ పార్లమెంట్‌కు టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. నేడు బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ మాయమాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. అబద్ధపు ప్రచారంతో మరొక సారి మోసం చేయడానికి వస్తున్న కాంగ్రెస్, బీజేపీలను నిలదీయాలన్నారు. చేవేళ్ళ గడ్డపైన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో ముచ్చటగా మూడోసారి గులాబి జెండా ఎగరడం ఖాయమని ఈసందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజిత ప్రవీణ్ నాయక్,గోవర్ధన్ నాయక్, బర్కం వెంకటేష్, వనం రాఘ వేందర్, జైపాల్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# "నేనే.. మల్లన్న నీ..." అని గేదెలతో మాట్లాడిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



కీసర,మేజర్ న్యూస్(మే,10):రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎన్నికల ప్రచారం అంటే వీర లెవల్ ఉంటుంది. ఆయన మాట్లాడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయని అందరికీ తెలిసిందే. తాజాగా మల్లారెడ్డి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మేడ్చల్ నియోజకవర్గంలోని నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కొరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓ రైతు పశువుల పాక వద్దకు వెళ్లిన మల్లారెడ్డి పాడి గేదె లకు గడ్డి పెడతూ.. ఓయ్ 'నేనే.. మల్లన్న ను మీకు నేను మంత్రి కాకముందు మస్తు సేవ చేసిన....అంటూ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాత రోజులు గుర్తుకు తెచ్చుకున్నారు. అయితే, పాడి గేదెల కొట్టం లోకి పోయి మల్లారెడ్డి గడ్డి పెట్టా రు. అయితే, బర్రెలు మాత్రం గడ్డి తినలేదు..ఎమ్మెల్యే మాత్రం ఫుల్ ఖుషీగా ఫీల్ అయ్యారు. నవ్వుకుంటూ అంతా మనదే అనుకుంటూ వెళ్లిపోయారు.

# ఇంటింటి ప్రచారంలో... బిజెపి విజయ తిలకం

### బిజెపి మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు సింగం విజయలక్ష్మి

శామీరేపేట, మేజర్ న్యూస్ (మే,10):

ఇంటింటి ప్రచారంలో బిజెపి విజయ తిలకం తో మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు సింగం విజయలక్ష్మి ప్రచారంతో ముందు కెళ్తున్నారు. మల్కాజిగిరి ఎంపీ బీజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటిటికి తిలకం తో ప్రచారం చేస్తున్నారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో విజయలక్ష్మి మాట్లాడుతూ... ప్రజలకు న్యాయ వ్యవస్థ పైన, బిజెపి పాలన పైన ఎంతో నమ్మకం ఉందన్నారు. దేశంలోని నరేంద్ర మోడీ సర్కార్ కుల మతాలకు అతీతంగా దేశం గర్వించేలా ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ప్రపంచమే భారతదేశం వైపు చూస్తున్న నేపథ్యంలో మరొకసారి మోడీ సర్కార్ రావాలని ప్రజలు కోరుతున్నారని ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## అక్రమంగా మట్టి తరలిస్తున్న వెహికల్స్ సీజ్

### శామీర్‌పేట ఆర్ఐ సుమలత



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 10) : అక్రమంగా నరేన్ కుంట నుంచి మట్టి తరలిస్తున్న ఒక జెసిపి 3 ట్రాక్టర్లను సీజ్ చేసి మురారిపల్లి గ్రామపంచాయతీలో పెట్టడం జరిగిందని శామీర్‌పేట ఆర్ఐ సుమలత తెలపడం జరిగింది.శామీర్‌పేట మండలం మురారి పల్లి గ్రామంలో పట్టపగలే అక్రమార్కులు నరేన్ కుంట నుంచి మట్టి తవ్వి తీసుకెళుతున్న విషయం తెలుసుకొని తెలుసుకున్న ఇరిగేషన్ అధికారి వాసు అందించిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు సిబ్బందితో కలిసి మూడు ట్రాక్టర్లను ఒక జెసిపిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.





ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ గ్రామ ఎంపీటీసీ నీరుడి రామారావు ముదిరాజ్ బిఆర్ఎస్ ను వీడిశుక్రవారం మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు.నీరుడి రామారావుతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఉన్నారు.

ఘట్కేసర్ మేజర్ న్యూస్(మే 10) :

## కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :

సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో క్రిస్టియన్ల సంపూర్ణ మద్దతు ఉంటుందని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ నేతలు ప్రకటించారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో వారు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వంలో దేశవ్యాప్తంగా క్రిస్టియన్ల పై దాడులు పెరిగాయని ఆవేదన చెందారు. ఝార్ఖండ్, చత్తీస్గడ్ లో చర్చిలపై దాడులు, మణిపూర్లో క్రిస్టియన్ మహిళలను నగ్నంగా ఊరేగించడం వంటి దుశ్చర్యలు అనేకం జరిగాయని అన్నారు. అయినా ఈ ఘటనలపై బీజేపీ ప్రభుత్వం మాట్లాడకపోవడం తమకు బాధను కలిగిస్తుందని వాపోయారు. కనుక తమకు అండగా నిలిచే సెక్యులర్ పార్టీలకు, ప్రభుత్వాలకు మద్దతు ఉంటుందని చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బీజేపీ రద్దు చేస్తాననడం సిగ్గుచేటు అన్నారు.

కనుక దేశంలో క్రిస్టియన్లు స్వేచ్ఛగా బ్రతకాలి అంటే కాంగ్రెస్ లాంటి ప్రభుత్వాలు అధికారంలో ఉండాలని వెల్లడించారు. రాహుల్ ని దేశ ప్రధానిని చేసేందుకు తామంతా అండగా నిలుస్తామని ప్రకటించారు.

## డిఫాల్టర్ అయిన డైరెక్టర్ల సభ్యత్వాన్ని రద్దు చేయాలి

### మేడ్చల్ జిల్లా సహకార అధికారికి డైరెక్టర్ బిరెడ్డి స్రవంతి కృష్ణారెడ్డి ఫిర్యాదు

ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 10):సహకార సంఘంలో సంఘం డైరెక్టర్ లుగా ఉండి రుణం తీసుకొని చెల్లించకుండా డిఫాల్టర్ అయిన సదరు డైరెక్టర్ల సభ్యత్వాన్ని రద్దు చేయాలని మేడ్చల్ జిల్లా సహకార అధికారికి ఆ సంఘం డైరెక్టర్ బిరెడ్డి స్రవంతి కృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘం నుండి ఇదే సంఘం డైరెక్టర్లుగా ఉన్న చందుపట్ల ధర్మారెడ్డి, గ్యార వెంకటేష్, గోపు బాలరాజు, వంగూరి లక్ష్మమ్మ బైలా నిబంధనలకు విరు ద్ధంగా రుణం పొందడమే గాక కిస్తీలను చెల్లించకపోవడంతో డిఫాల్టర్ గా అయి నప్పటికీ సభ్యత్వం కొనసాగిస్తున్నారని, వెంటనే సభ్యత్వాన్ని రద్దు చేసి సదరు డైరెక్టర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

## ఆర్.కృష్ణయ్యపై దాడి అమానుషం

### : గోద అరుణ్ యాదవ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 9) : బీసీ సంఘం వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై నిన్న శ్రీకాళహస్తిలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్నారు. ఆర్.కృష్ణయ్యపై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ ఘటనను ప్రతి ఒక్కరు ఖండించవలసిన అవసరం ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసులను కోరారు.

## రాహుల్‌ని ప్రధాని చేయడమే వడ్డెరల లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు
- అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ ప్రకటన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాహుల్ ను దేశ ప్రధానినీ చేయడమే తమ లక్ష్యమని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవిలతో కలిసి వారు మాట్లాడారు... బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు వడ్డెరలకు తీవ్ర అన్యాయం చేశాయని ఆవేదన చెందారు. కాంట్రాక్టులు, క్వారీల కేటాయింపులలో అన్యాయం జరిగిందని చెప్పారు. దేశంలో కాంగ్రెస్ గెలుపే ప్రాధాన్యతగా వడ్డెరలు పనిచేయాలని అన్నారు. దేశంలో తాము 12 నుంచి 15 కోట్ల మంది ఉంటామని తెలిపారు. వీరంతా అభ్యర్థుల గెలువు ఓటములను శాసించే స్థాయిలో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 30 లక్షల వడ్డెర జాతి ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలిపారు. గతంలో తాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వడ్డెరల సమస్యపై వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు. తమకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వడ్డెరల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు గతంలో కూడా తమను కాంగ్రెస్ పార్టీ మాత్రమే గుర్తించిందని గుర్తు చేశారు. వైయస్ ప్రభుత్వంలో తమను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇదే విషయమై ఇందుపూర్, సంగారెడ్డి సభల్లో సైతం రాహుల్ తమ డిమాండ్ల ను ప్రస్తావించారని అన్నారు. కనుక తమ డిమాండ్లు నెరవేరాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా నిలుస్తామని అన్నారు. వడ్డెరలంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించి ,వారి గెలువులో భాగస్వాములు కావాలని ఆయన పిలువునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు కుంచాల వెంకటేశ్వర్లు ,రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకటేష్, గ్రేటర్ అధ్యక్షులు రేపని గిరిబాబు, కార్మిక విభాగం అధ్యక్షులు ఎస్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్...

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆ పార్టీ నాయకులు ఉపేందర్ రెడ్డితో కలిసి గురువారం శ్రీరాంనగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి కూడా మన డివిజన్‌లోని బస్తీలను అభివృద్ధి చేసిన సందర్భాలు ఉన్నాయని ప్రశ్నిస్తు రాబోవు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను అత్యం మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశప్రజలకు రక్షణ బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యం

### – బిజెపి మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్యయాదవ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 10): ఉగ్రవాదాన్ని అరికట్టి సంఘ వద్రోహశక్తుల పట్ల కఠినంగా వ్యవ హరించి దేశప్రజలకు రక్షణ కల్పంచడం బిజెపి ప్రభుత్వానికే సాధ్యపడుతుందని భారతీయజనతాపార్టీ మాడ్గుల మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్యయాదవ్ అన్నారు. ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం గడిచిన పదేండ్ల పాలనలో 370 ఆర్టికల్, ట్రిబుల్ తలాక్‌ను రద్దుచేయడంతో పాటు దశాబ్దాల కాలంగా అపరష్కృతంగా వున్న భవ్య రామమందిర నిర్మాణం వంటి అనేక సాహసోపేత నిర్ణయాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఫిరోజ్‌నగర్ గ్రామంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా స్థానిక బిజెపి నాయకులతో కలిసి జంగయ్యయాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మరోమారు నరేంద్రమోది ప్రధానిగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ప్రజలంతా భరత్‌ప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు యాతం వెంకటేష్, బిజెపి, బిజెప మోర్చాల నాయకులు దేరంగుల కృష్ణ, కేశ మోని శేఖర్, మహేష్, నీలాల మహేష్, వరికుప్పల రాములు, చిలుక రమేష్, గణేష్ , మేకల మహేష్, కొప్పుల మహేష్, గౌరారం బంద మహేష్, కడారి శివ, కడారి సాయి, బోధ శివ, బన్నె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 10): చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ ఆర్ సి ఆర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో చేవెళ్ల పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వరి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం కొనసాగించారు. అనంతరం రామ్ రెడ్డి మాట్లాడుతూ.... మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్ర రెడ్డి ఆదేశాలనుసారంగా పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పలు కాలనీవాసులు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బి ఆర్ ఎస్ కార్యకర్తలు యువకులు అభిమానులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 10):అనుమాన స్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం జల్ పల్లి గ్రామంలో నివాసముండే మహమ్మద్ బాబా గత ఆరు సంవత్సరాలుగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో అద్దె గదిలో చెత్త వ్యాపారం చేస్తున్నాడు. మహేష్(30) అనే వ్యక్తి రెండు సంవత్సరాల నుండి వాటర్ బాటిల్స్,ప్లాస్టిక్ స్క్రాప్ లను సేకరించి తన దుకాణంలో విక్రయిస్తున్నాడు. దానికోసం అతను అతనికి 200-250 రూపాయలు చెల్లించేవాడు. మహేష్ ఆ డబ్బును ఆహారం, మద్యపానం కోసం ఉపయోగించేవాడని తన దుకాణం ముందు ఉంటాడని, అతను అనారోగ్యంతో బాధపడుతున్నాడని కొన్నిసార్లు మూర్ఛ పోతాడని అన్నాడు. ఈనెల 09న అస్వస్థకు గురవుతున్న మహేష్ ను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లాడు. పరీక్షించిన తర్వాత డాక్టర్ అతన్ని అడ్మిట్ చేయాలని అతనితోపాటు ఉండాలని సూచించారు. అయితే మహమ్మద్ బాబా అతనికి మందులు కొని తనకు పని ఉందని చెప్పి తిరిగి తన దుకాణానికి తీసుకొచ్చాడు.ఈ నెల 10న ఉదయం 9 గంటలకు మహేష్ తన స్క్రాప్ షాప్ దగ్గర అనుమానస్పదంగా చనిపోయి కనిపించాడు. కావున తగు చర్యలు తీసుకోవాలని మొహమ్మద్ బాబా పహడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష ఆదరణ : క్యాతం అశోక్ యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 10) : రాష్ట్రంలో ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ వస్తుందని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యారని వ్యాఖ్యానించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు కోసం గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగిలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల కోసం ప్రభుత్వంపై బురద జల్లేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఇలాంటి విమర్శలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కైరంకొండ వినోద్‌కుమార్, కైరంకొండ రాము, జల్లి వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో కారు జోరు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 10):జల్ పల్లి మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారంలో కారు జోరు ఊపందుకుంది.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా జల్ పల్లి మున్సిపాలిటీ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్,నవపేట్ ఆంజనేయులు,సిద్ధార్ధ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి సబితా ఇంద్రారెడ్డి తోనే సాధ్యమని అన్నారు.అలాగే రాబోయే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించి సబితమ్మకు కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ. 10వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 10): కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన బక్క యాదమ్మ గురువారం రాత్రి గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం యాదమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలి కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. అదే విధంగా మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన మృతుడు వడ్డే నారయ్య కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన ట్రస్ట్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ ఎంపిటిసి గోపాల్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు వీరయ్య, లింగం, రాజు, కృష్ణయ్య, మల్లేష్ యాదవ్, రవికుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వసనీయత కోల్పోయారు

★ ఏఎంసీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, మన్నే జయేందర్ ముదిరాజ్

★బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 10): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ చెప్పిన ఆరుగ్యారంటీల అమలు చేయాకుండా విఫలం కావడంతో ప్రజలలో విశ్వసనీయత కోల్పోయారని మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, మండల పార్టి అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ అన్నారు. కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ డిల్లీ యాదయ్య, డిల్లి పెద్ద యాదయ్య, శ్రీనివాస్, డిల్లీ వంశీ, శ్రీనివాస్, 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీసీల ముద్దు బిడ్డ చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి తిరిగి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు లక్ష్మీనర్సింహరెడ్డి, ఆనేగౌని అంజయ్యగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు డిల్లి జంగయ్య, మండల యూత్ ఉపాధ్యక్షుడు గొర్రెంకల రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయఖ్, యూత్ అధ్యక్షుడు డిల్లి రమేష్, మాజీ వార్డు సభ్యులు ఎడ్ల కృష్ణ,పుచ్చల మహేందర్, సురేష్ నాయక్, గోదాస్ గణేష్, అందుగుల రాజు, కాకి పరమేష్, కాకి మదుసూధన్, కాకి దేవేందర్, శ్రీశైలం, పి.దర్శన్, ప్రశాంత్, నారాయణ, రాజు, డిల్లి కృష్ణ, పుచ్చల జంగయ్య, సత్తయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

### ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్ బుడుమల యాదగిరి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 10):చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బుడుమల యాదగిరి.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం జల్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కాంగ్రెస్ తోననే గ్రహించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్నారన్నారు. అలాగే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యే విధంగా కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అలోవేరాతో చింపిరి జుట్టుకు సంరక్షణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: వేసవి ప్రారంభమైనందున, యూవీ కిరణాలు, తేమ, కాలుష్యంల హానికరమైన ప్రభావాల నుండి మీ జుట్టును రక్షించే శిరోజ సంరక్షణ దినచర్యను క్రమం తప్పకుండా అనుసరించడం చాలా ముఖ్యం. ఈ కాలుష్య కారకాల కలయిక తరచుగా నిస్తేజంగా, పొడిగా ఉండే, చింపిరి జుట్టుకు దారితీస్తుంది. అంతేకాకుండా, కఠిన జలాల (హార్డ్ వాటర్)కు ఎక్కువగా గురి కావడం వల్ల నష్టం మరింత తీవ్రమవుతుంది. అది మీ జుట్టును నిస్తేజంగా, చిట్లి పోయేలా చేస్తుంది.చింపిరిని నియంత్రించడానికి, మీ జుట్టుకు చక్కటి పోషణను అందించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం ఒక సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్‌లో పాల్గొనడం. ఎంచుకోవడానికి అనేక హెయిర్ ఆయిల్ ఎంపికలు ఉన్నప్పటికీ, మీరు మీ జుట్టుకు సరైన పదార్థాలతో ఒకదాన్ని ఎంచుకోవాలి. కలబంద చాలా సంవత్సరా లుగా వేసవిలో ఇష్టపడే వాటిలో ఒకటి!అలోవేరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ విశిష్ట మిశ్రమం మీ శిరోజాల్లోకి పది పొరల దాకా చొచ్చుకుపోతుంది. జుట్టు చింపిరి కాకుండా తోడ్పడతుంది. శిరోజ వృద్ధిని పెంచడం, జుట్టు పలచన అయ్యేం దుకు దారి తీసే హెయిర్ ఫాల్ (వెంట్రుకలు రాలిపోవడం)ను నిరోధించేందుకు, మొత్తం మీద వేసవి కాలం లో శిరోజ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు అలోవేరా ఒక గొప్ప దినుసుగా పేరొందింది. అంతేగాకుండా అలోవేరా విటమిన్లు, మినరల్స్ కు బాగా పేరొందింది. అది మాడుకు, జుట్టుకు పోషణను అందిస్తుంది. శిరో జాలను పటిష్ఠం చేస్తుంది. అవి చిట్లిపోకుండా చూస్తుంది. మాడు గోకుడుపెట్టకుండా చేస్తుంది. చుండ్రును కూడా తగ్గిస్తుంది. చిట్కా: ఈ ఆయిల్ ను మాడుపై వెంట్రుకల చివర్ల దాకా మసాజ్ చేయండి. 30 నిమిషాల తరువాత శిరోజాలను కడుక్కోవాలి. మంచి ఫలితాల కోసం వారానికి 2-3 రోజులు దీన్ని ఉపయోగించండి.